
నేడు ఎస్సారెస్పీకి సీఎం కేసీఆర్

- రాత్రి 9గంటలకు పోచంపాడ్‌కు రాక
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి గురువారం శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- ఏర్పాట్లు చేస్తున్న నిజామాబాద్ జిల్లా అధికారులు
- రేపటి బహిరంగ సభకు జిల్లా నుంచి భారీ సంఖ్యలో రైతులు, కార్యకర్తల తరలింపునకు అగ్రనాయకుల కసరత్తు



3 లోపలి పేజీలో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
నిర్మల్
20
బుధవారం 9 ఆగస్టు 2017



- సయోధ్య సమయంలో సమరం
- అధికార పార్టీని వెంటాడుతున్న నాయకుల మధ్య విభేదాలు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలోనే కీచులాట
- ఖానాపూర్‌లో పరాకాష్ఠకు చేరిన విభేదాలు
- ఒడవని 'గులాబీ' పంచాయితీ!
- నిర్మల్, ముథోల్ సెగ్మెంట్లలోనూ ఇదే పరిస్థితి
- సీఎంకు ఇంటెలిజెన్స్ నివేదిక?
- రాథోడ్‌పై ఎమ్మెల్యే రేఖానాయక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గుప్పుమన్న.. గ్రూపు రాజకీయాలు



- మంత్రి అల్లోల సమక్షంలోనే ఎమ్మెల్యే రేఖా, రాథోడ్ రమేష్‌ల వాగ్వాదం

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)



రాథోడ్ రమేష్‌పై సీఐకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే రేఖా

అధికార టీఆర్ఎస్ పార్టీలో.. గ్రూపు రాజకీయాలు మళ్లీ గుప్పుమన్నాయి. జిల్లాలోని ఖానాపూర్ సెగ్మెంట్‌లో ఎమ్మెల్యే రేఖానాయక్, రాథోడ్ రమేష్‌ల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. స్వయాన జిల్లా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఎదుటే వారిరువురి మధ్య నువ్వెంత అంటే.. నువ్వెంత అంటూ మాటల యుద్ధం కొనసాగింది. చిలికిచిలికి గాలివానలా ఇరు వర్గీయులు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో పరిస్థితి పరాకాష్ఠకు చేరింది. ఇరు వర్గాల మధ్య పంచాయితీ ఒడవని.. తెగని విషయంగా మారింది. రాథోడ్, రేఖా వర్గీయులు హోరాహోరీగా తలపడేందుకు సిద్ధమయ్యారంటే ఒకానొక పరిస్థితిలో చేయిదాటినంత పనయ్యింది. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించ తలపెట్టిన సీఎం కేసీఆర్ సభకు జన సమీకరణ కోసం మంగళవారం ఖానాపూర్‌లో నిర్వహించిన పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో జరిగిన ఆధిపత్య పోరు సర్వత్రా చర్చనీయాంశమైంది.

జీఎస్టీపై న్యాయపోరాటం

- రాష్ట్రంపై రూ.40వేల కోట్ల భారం
- 'ఎస్సారెస్పీ పునరుజ్జీవం'తో 6లక్షల ఎకరాలకు సాగునీరు
- ఢిల్లీలో టీఆర్ఎస్ అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి



9



5

ప్రధాన రహదారిపై బైఠాయించిన రైతులు

కరెంటు కోసం రైతుల ఆందోళన

- సత్తన్‌పల్లిలో రహదారిపై రాస్తారోకో
- మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక గ్రామాల్లో ఎండుతున్న పంటలు
- ఖానాపూర్ నుంచి లైన్ ఇవ్వాలని డిమాండ్
- ఇరువైపులా భారీసంఖ్యలో నిలిచిపోయిన వాహనాలు



మారని తలరాతలు..!

■ నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

తరాలు మారినా ఆదివాసీల తలరాతలు మారడం లేదు.. అడవులకే పరిమితమైన అడవి బిడ్డల అభివృద్ధి ఎండమావులుగానే కనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి యేటా భారీగా నిధులు కేటాయిస్తున్నా దళారుల దోపిడీ.. అధికారుల అవినీతి వల్ల ఫలితం లేకుండా పోతోంది. ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల అటవీప్రాంతాల్లో మనుగడ సాగిస్తున్న ఆదివాసీల స్థితిగతులపై ప్రత్యేక కథనం.. మధ్య పేజీల్లో..

'పునరుజ్జీవం'తో శాశ్వత పరిష్కారం

- రూ.1100 కోట్ల వ్యయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పనులు
- పూర్తయితే జిల్లా సస్యశ్యామలం
- రేపు పోచంపాడ్‌లో కేసీఆర్ సభ
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



4

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

ఉపాధి కూలీలకు చేతినిండా పని..

బి. వెంకటి, మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



మందమర్రి : గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో కూలీలకు చేతినిండా పని కల్పిస్తున్నామని మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బీ వెంకటి స్పష్టం చేశారు. ప్రస్తుతం హరితహారం కింద మొక్కలు నాటిస్తున్నామన్న ఆయన, ప్రభుత్వ ఆదేశాలమేరకు కూలీల ఆధార్ కార్డులను బ్యాంకు ఖాతాలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ పనులు ఎలా జరుగుతున్నాయి?

అధికారి : జిల్లాలో ఉపాధిహామీ పనులు కొంత వెనుకబడ్డాయి. వర్షాకాలం కావడంతో చాలా మంది కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. కూలి ఎక్కువగా ఉండడంతో అటువైపే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం తరుపున ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటిస్తున్నాం. 10 వేల నుంచి 15 వేల మంది కూలీలు ఈ పనులు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : ఉపాధి కూలీల ఖాతాలతో ఆధార్ అనుసంధానం ఎక్కడి దాకా వచ్చింది?

అధికారి : పెద్ద సంఖ్యలో కూలీలకు ఆధార్, బ్యాంక్ ఖాతాలు లేవు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కూలీలందరితో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నాం. వాటిని ఆధార్ కార్డులతో అనుసంధానిస్తున్నాం. కూలీలకు వేతనాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా, వారి డబ్బులు ఎవరు కాజేయకుండా ఈ ప్రక్రియ దోహదపడుతుంది. మొత్తం మీద నగదు రహిత లావాదేవీల దిశగా వెళ్తున్నాం. పారదర్శకత పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ కూలీలు ఎంతమంది ఉన్నారు?

అధికారి : జిల్లాలో 2,50,000 జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పని చేస్తుంటారు. మంది ఉన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు పనికి వచ్చిన కుటుంబాలు 66 వేలు మాత్రమే. లక్షకు పైగా కూలీలు, గత సంవత్సరం పని చేయగా వారికి 41.5 కోట్లు చెల్లించాం. ఈ సంవత్సరం ఇప్పటికే 46 వేల కోట్లు చెల్లించాం.

ఆంధ్రజ్యోతి : ఉపాధిహామీ కింద ప్రధానంగా ఏ పనులు చేపడుతున్నారు?

అధికారి : ఉపాధిహామీ కింద ఊట కుంటలు, ఫాంపాండ్స్, చేపల చెరువుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నాం, బావులు తవ్వుకోవచ్చు. కాలువ పూడిక తీత, హరితహారం కింద మొక్కలు నాటడం, వాటి నిర్వహణ, హార్టీకల్చర్, నర్సరీల ఏర్పాటు, సీసీ రోడ్ల పనులు, మధ్యాహ్న భోజన షెడ్ల నిర్మాణం చేపడుతున్నాం. 40 వైకుంఠధామాలు నిర్మిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఈ సంవత్సరం పురోగతి ఎలా ఉంది?

అధికారి : 2016-17 ఆర్థిక సంవత్సరం రూ.46 కోట్లు వచ్చాయి. 66 లక్షల పని దినాలకు గాను 32 లక్షల పని దినాలు పూర్తి చేశాం. ఉపాధిహామీ పనులతో మందమర్రిలో మామిడిగట్టు, జెండవెంకటాపూర్, ఆవడంలాంటి ప్రాంతాల్లో మామిడి తోటలు అభివృద్ధి చేశాం. ఈ పథకాన్ని జిల్లాలో సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతాం.

● సింగరేణిలో రెగ్యులరైజేషన్ కోసం 26 వేల మంది ఎదురుచూపులు

● కనీస వేతనాలు లేక కార్మిక కుటుంబాల ఇక్కట్లు

కష్టాల కడలిలో.. కాంట్రాక్టు కార్మికులు



శ్రీరాంపూర్ : సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కష్టాల కడలిలో ఈదుతున్నారు. ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ హామీగానే మిగిలిపోవడంతో భారంగా బతుకులీడుస్తున్నారు. తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలంటూ 20 ఏళ్లుగా చేస్తున్న పోరాటాలు నేటికీ ఫలించలేదు. ఫలితంగా కార్మికులు కనీస వేతనాలు సహా ఎలాంటి సంక్షేమానికి నోచుకోవడం లేదు.

సింగరేణిలో 26 వేల మంది..

దేశంలోని వివిధ బొగ్గు పరిశ్రమల్లో 1.5లక్షల మంది, సింగరేణిలో 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు కొనసాగుతున్నారు. సింగరేణికాలరీస్‌లో సివిల్, సివిక్, సులబ్, అన్వేషణ, సెక్యూరిటీ, ఓపెన్‌కాస్టు ఓబీ, వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్, బెల్ట్ క్లీనింగ్, పర్చేస్, గెస్ట్‌హౌజ్, గార్డెన్స్, క్యాంటీన్లు, కోల్ ట్రాన్స్‌పోర్టు, హౌజ్‌కీపింగ్, రోడ్స్ క్లీనింగ్‌తో పాటు పలు విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు అమలు చేయాలంటూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు కొనసాగుతున్నాయి. బోనస్, వైద్యసౌకర్యం, బ్యాంకు వేతనాలు, రక్షణ పరికరాలు, దుస్తులు, బూట్లు అందజేయాలని కార్మికశాఖ అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ సింగరేణిలోని కాంట్రాక్టర్లు, యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు వాపోతున్నారు.

మాట ఇచ్చి మరచిపోయి..

తెలంగాణ ఉద్యమ కాలంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో ఉన్న కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చి, మరచిపోయారు. దీంతో తాము చాలీచాలని జీతాలతో పిల్లలను పోషించుకోలేక, మంచి చదువులు చదివించలేక సతమతమవుతున్నామని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2012లో తొమ్మిదో వేజ్‌బోర్డు ఒప్పందం సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు నెలకు రూ.16వేల నుంచి హైపవర్ కమిటీ వేతనాలు ప్రారంభించాలని సర్క్యులర్ విడుదల చేసినప్పటికీ సింగరేణిలో అమలు చేయడం లేదు.. 2013జనవరి నుంచి హెచ్‌పీసీ



కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ గోవర్ధన్ (ఫైల్)

వేతనాలు అమలు కావాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. కనీసం 2017 జనవరిలో అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.359, సెమిస్కిల్డ్ కార్మికులకు రూ.420, స్కిల్డ్ కార్మికులకు రూ.506 చొప్పున దినసరి వేతనం అమలు చేయాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు.

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ పర్యటించినా..

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలను సందర్శించారు. గత నెలలో వారం పాటు వర్క్‌షాప్, స్టోర్, సివిల్ డిపార్టుమెంట్, సెక్యూరిటీ, సానిటేషన్ తదితర విభాగాలను స్వయంగా సందర్శించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిశీలించారు. కనీస వేతనాల అమలుకు కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి డైరెక్టర్లు, సీఎండీతో స్వయంగా సమావేశమై కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా సర్క్యులర్‌ను అమలు చేయాలని కోరారు. పార్లమెంట్‌లో కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై తెలంగాణ ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. అయినప్పటికీ కనీస వేతనాలు, హెచ్‌పీసీ వేతనాల అమలుపై యాజమాన్యాలు స్పందించడం లేదని కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు.

కొన్ని రాష్ట్రాల్లో కనీస వేతనాలు

- బ్రహ్మానందం, ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ హర్యానా, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో చేసిన ఆందోళనలు ఫలించాయి. కానీ సింగరేణిలో మాత్రం అమలుకావడం లేదు. బొగ్గు పరిశ్రమల్లోని కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల అమలు కోసం చత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, ఢిల్లీలో ఆందోళనలు చేశాం. దీంతో హెచ్‌పీసీ వేతనాలకు ఉత్తర్వులు జారీ అయినప్పటికీ పట్టించుకోవడం లేదు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- మేకల సదయ్య, సివిక్ కార్మికుడు



సింగరేణి సివిక్ విభాగంలో పనిచేస్తున్నాం. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. శాశ్వత ఉద్యోగులు పని చేసే స్థానంలో నియమించినప్పటికీ కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నాం. పిల్లలను చదివించడం భారంగా మారింది. ఏనాటికైనా జీతాలు పెరుగుతాయనే ఆశతోనే పని చేస్తున్నాం.

పర్మనెంట్ చేస్తేనే బతుకుతాం

- హేమ, సివిక్ కార్మికురాలు



ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో అరిగోస పడుతున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేస్తే మేమూ, మా కుటుంబాలు బతుకుతాం. లేదంటే రోడ్డున పడుతాం. సింగరేణిలో మహిళలకు సరైన అవకాశాలు కల్పించడం లేదు.

అధికారులను బాధ్యులను చేస్తేనే..

- మేకల దాసు, కాంట్రాక్టు వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు



సింగరేణిలో అధికారులను బాధ్యులను చేస్తేనే కనీస వేతనాల చట్టం అమలవుతుంది. కోలిండియా ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్లు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. జేబీసీసీఐ సమావేశాల్లోనూ జాతీయ సంఘాలు, బొగ్గు మంత్రిత్వశాఖ అధికారుల సమక్షంలో హెచ్‌పీసీ వేతనాలు అమలు చేస్తామని అంగీకరించిన సింగరేణి యాజమాన్యం ఆ తర్వాత పట్టించుకోకపోవడం అన్యాయం. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు. వారిని పర్మినెంట్ చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం లేదు.

ఆధ్యాత్మికం

నమస్కారంలోనే సంస్కారం

దండేపల్లి: నమస్కారం చేయడమనేది భారతీయ సంస్కృతిలో ఓ భాగం. అది సంస్కారానికి నాంది లాంటిది. నమస్కారంలో ఎన్నో రకాలున్నాయి. కళ్లతో, తలవంచి, చేతులు జోడించి, నడుమువంచి, మోకాళ్లపై నిలబడి, సాష్టాంగపడి నమస్కరిస్తుంటారు. మనకంటే పెద్దలను చూడగానే వెంటనే నమస్కారం మండి అనడం బాల్యం నుంచే నేర్పుకోవాల్సిన అవసరముంది. భగద్గీత ప్రకారం అందరి హృదయాల్లో భగవంతుడున్నాడు. అందుకే చేతులు హృదయానికి జోడించి, తాకించి నమస్కారం చేస్తాం. ఎదుటి మనిషిలో భగవంతుని చూస్తున్నామన్న సంస్కారానికి గుర్తే నమస్కారం. దేవునికి ఆచార్యులకు, సన్యాసులకు సాష్టాంగ నమస్కారం చేస్తారు. వాద ప్రతివాదాలు కానీ మరే విషయాలైనా నమస్కారంతో ప్రారంభిస్తే శత్రుభావన ప్రవేశించదు.

● నమస్కారం విలువ ఎంతో గొప్పది..

- సంతోష్‌కుమార్‌శర్మ పురోతులు ద్వారక



నమస్కారానికి ఎంతో విలువ ఉన్నది. కృత యుగం నుంచి దీనికి ప్రాధాన్యముంది. ఎదుటి వారిని ప్రసన్నం చేసుకోవాలన్నా, మనలో అహంకారం పోవాలన్నా నమస్కారమే సాధనం. పెద్దవారికి రెండు చేతులు జోడించి నమస్కరించడం, చిన్నవారిని రెండు చేతులతో ఆశీర్వదించడం అలవాటు చేసుకోవాలి.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్లకు..

ఉద్యోగ భద్రత కల్పించాలి

- కాంపెల్లి శంకర్, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి



బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా 4,500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పని చేస్తున్నారు. వారికి నేటికి ఉద్యోగ భద్రత లేదు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పనిచేస్తున్న వారికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చెల్లించాలి. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. ఈసమస్యను ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లాం. అయినా స్పందించడంలేదు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం లెక్చరర్లంతా పోరాటానికి సిద్ధం కావాలి.

అటు హరితహారం.. ఇటు నరికివేత

హతవిధీ..



ఈస్‌పూర్ చెక్‌పోస్టు సమీపంలో టేకు చెట్లను నరికి వేసిన స్మగ్లర్లు

- టేకు చెట్లపై స్మగ్లర్ల గొడ్డలి వేటు
- పట్టించుకోని అటవీ శాఖాధికారులు

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని ఈస్‌పూర్ అటవీ ప్రాంతంలో లక్షలు విలువ చేసే టేకు చెట్లు స్మగ్లర్ల వేటుకు నేలకొరుగుతున్నాయి. ఒక వైపు అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు పెంచాలని ప్రచారం చేస్తున్నా కొందరు తమ వ్యక్తిగత అవసరాల కోసం చెట్లను నరుకుతున్నారు. మరి కొందరు వాటిని నరికి ఇతర ప్రాంతాల్లో వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరిగినా అటవీ శాఖాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కాగా ఈ వ్యవహారానికి అధికారులు అండదండలు ఉండడంతోనే విలువైన కలప అక్రమంగా తరలిపోతుందని పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం పచ్చదనం కోసం కోట్లు ఖర్చు పెట్టి హరితహారం కార్యక్రమం నిర్వహిస్తుంటే మరోపక్క స్మగ్లర్ల గొడ్డలి వేటుకు చెట్లు నేలకొరుగుతుండడం ఆశ్చర్యం కలిగిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ కలప దందా వ్యవహారం జాతీయ రహదారి ఈస్‌పూర్ చెక్‌పోస్టుకు కూత వేటు దూరంలోనే జరుగుతోంది. అంతేకాకుండా టేకు చెట్లు గొడ్డలి వేటుకు బలవుతున్నాయి. అధికారుల ఈ విషయంలో చూసీచూడనట్లు వ్యవహరించడంతో ప్రజల విమర్శలకు బలాన్ని చేకూరుస్తుంది. ఇప్పటికైనా అటవీ శాఖాధికారులు స్పందించి అటవీని రక్షించాలని కలప స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేడు ఎస్సారెస్పీకి సీఎం కేసీఆర్ రాక

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ఎస్సారెస్పీ గెస్ట్‌హౌజ్ ముస్తాబు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు బుధవారం రాత్రే సీఎం కేసీఆర్ రానున్నారు. గురువారం రావాల్సి ఉండగా.. ఒక్కరోజు ముందుగానే సీఎం పోచంపాడ్‌కు చేరుకోనున్నారు. సీఎం బస చేసే విధంగా ఎస్సారెస్పీ గెస్ట్‌హౌజ్‌ను ముస్తాబు చేస్తున్నారు. గెస్ట్‌హౌజ్ ప్రాంతంలోని అన్ని రోడ్లు, పరిసరాలను చదును చేసే పనులలో అధికారులు నిమగ్నమయ్యారు. నిర్మల్ జిల్లా అధికారులకు అందిన సమాచారం ప్రకారం బుధవారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఎస్సారెస్పీ గెస్ట్‌హౌజ్‌కు చేరుకుంటారు. పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులు గెస్ట్‌హౌజ్‌ను పరిశీలించి నాలుగు సూట్‌లను సీఎం కోసం ముస్తాబు చేస్తున్నారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లి నుంచి రోడ్డు మార్గం గుండా సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి రాత్రి 9గంటలలోపు ఎస్సారెస్పీకి చేరుకుంటారు. కేసీఆర్‌తో పాటు మంత్రులు వస్తున్నట్లు సమాచారం. గురువారం బహిరంగ సభ అనంతరం హెలిక్యాప్టర్ ద్వారా నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు. ఈ నెల 11వ తేదీన ఉపరాష్ట్రపతిగా వెంకయ్యానాయుడు బాధ్యతలు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొనేందుకు 10వ తేదీ ఢిల్లీకి వెళ్తారని అధికారులు తెలిపారు. కార్యక్రమాలు కూడా మధ్యాహ్నం 2గంటల్లోపు పూర్తిచేసి హైదరాబాద్‌కు వెళ్లే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, సీఎం పర్యటనకు భారీగా పోలీసులను మోహరించారు.

మత్తడి వాగు ప్రాజెక్టులో గుర్తు తెలియని మృతదేహం

తాంసి: మండలంలోని మత్తడి వాగు ప్రాజెక్టులో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహం గుర్తించబడింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రాజెక్టులో మృతదేహం కనిపించడంతో స్థానికులు తాంసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే తాంసి ఎస్సై రాజు ప్రాజెక్టు వద్దకు చేరుకొని పరిశీలించారు. మనిషి మృతదేహంగా గుర్తించిన ఆయన గ్రామానికి చెందిన ఈతగాళ్ళతో మృతదేహన్ని బయటకు తీశారు. మృతుడు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వాడై ఉంటాడని తెలిపారు. మృతుడు నీలి రంగు జీను ప్యాంటు, నలుపు రంగు షర్టు ధరించినట్లు పేర్కొన్నారు. మృతుడిది ఆత్మహత్యా? లేకా హత్య? అనేది తెలియరాలేదన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై రాజు వివరించారు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు.

అడవిపందుల దాడిలో మొక్కజొన్న ధ్వంసం



ధ్వంసమైన పంటను పరిశీలిస్తున్న అధికారులు

పెంబి : నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రానికి చెందిన రైతు పుప్పాల మల్లేష్ చెనులో మొక్కజొన్న, పసుపు పంటను వేశారు. సోమవారం రాత్రి మొక్కజొన్న పంట చేనులో అడవి పందులు చొరబడి తీవ్ర నష్టం కలిగించాయని రెవెన్యూ, ఫారెస్ట్, వ్యవసాయాదికారులకు సమాచారం అందించాడు. మంగళవారం అధికారులు పంట చేనులోకి వెళ్లి పరిశీలించి పంచనామా నిర్వహించారు. రెండు ఎకరాల చేనులో ఎకరం పంటను అడవి పందులు ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే పెంబి గ్రామానికి చెందిన తుర్క రాజారెడ్డి పంట చేనును కూడా అడవి పందులు ధ్వంసం చేశాయి. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.

ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు



తనిఖీలు చేస్తున్న ఏడీఏ సురేఖ

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బోథ్ ఏడీఏ సురేఖ మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో ఎరువుల నిల్వలు తదితర రికార్డులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మేలు రకమైన ఎరువులను రైతులకు అందించాలని సూచించారు. ఎరువులకు సంబంధించిన రసీదులను రైతులకు ఇవ్వాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వెంట ఏవో మహేందర్, ఏఈవో వెంకట్‌లు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో భారీ బందోబస్తు



కవాతు నిర్వహిస్తున్న సాయుధ, స్థానిక పోలీసులు

ఆదిలాబాద్‌టౌన్: గణేష్ నవరాత్రోత్సవాల పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో భారీ పోలీసు బందోబస్తును నిర్వహించనున్నట్లు ఆదిలాబాద్ ఎస్పీ ఎం.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలలో సాయుధ పోలీసులు, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో భారీ కవాతు నిర్వహించారు. హిందువులు పవిత్రంగా జరుపుకునే వినాయక చవితి, ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఈ కవాతు కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సురేష్, ఎస్సైలు గుణవంత్‌రావు, అబ్దుల్‌బాఖీలు పాల్గొన్నారు.

డీజే నిర్వాహకుల బైండోవర్



డీజే నిర్వాహకులను బైండోవర్ చేసిన ఎస్ఐ

నర్సాపూర్ (జి) : నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలో అనుమతులు లేకుండా డీజేలను నిర్వహిస్తున్న యజమానులను మంగళవారం ఎస్ఐ రాం నర్సింహారెడ్డి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు పోలీసుల అనుమతులు లేకుండా డీజేలను అద్దెకిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీజేలను అద్దెకు ఇవ్వాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజే యాజమానులు, నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు నిర్మల్, సోన్ మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిర్మల్‌రూరల్: నిర్మల్, సోన్ మండలాలకు చెందిన సోన్, ముజ్గి, సిద్దిలకుంట, పాక్‌పట్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఎఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ఈ అంతరాయానికి ఈ రెండు మండలాలకు చెందిన ప్రజలు సహకరించాలని కోరారు. తిరిగి సాయంత్రానికల్లా విద్యుత్‌ను పునరుద్ధరిస్తామన్నారు.

షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల స్కాలర్‌షిప్పు దరఖాస్తుల ఆహ్వానం

● విదేశాల చదువులకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్పు

నిర్మల్‌టౌన్: 2017-18 విద్యా సంవత్సరంలో విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ మహేశ్వర్ పేర్కొన్నారు. ఈ పాస్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉపకార వేతనాన్ని రూ. 20 లక్షలు పెంచారని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతవిధ్యను అభ్యసించాలన్నారు.

అర్హతలు

- తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి.
- విద్యార్థి బీటెక్, బ్యాచులర్ డిగ్రీలో 60 శాతం పైగా మార్కులు పొంది ఉండాలి.
- విదేశాలలో గుర్తింపు పొందిన యూనివర్సిటీలో దరఖాస్తు చేసుకొని ఐ20 పొంది ఉండాలి.
- జీఆర్‌ఈ, ఐఈఎల్ జీఎస్, టోఫెల్ తదితర లాంగ్వేజ్ కోర్సుల్లో అర్హత సాధించాలి.
- తెలంగాణ కుల ధృవీకరణ పత్రం తప్పని సరిగా జతపర్చాలి.
- రూ.2 లక్షల్లోపు ఆదాయం ఉండాలి.
- భారత ప్రభుత్వ మంజూరు చేసిన పాస్ పోర్టును కలిగిఉండాలి.
- ఆధార్ కార్డు, ఏదైనా జాతీయ బ్యాంకు అకౌంట్ జతపర్చవలెను.
- జూలై ఒకటో తేదీ నాటికి 35 సంవత్సరాలు దాటి ఉండరాదు.
- సంబంధిత యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పత్రము జతపర్చవలెను.
- ఈ నెల పదవ తేదీ సాయంత్రం 5 గంటల్లోపూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగుస్తుంది.

ఈ పథకం యూఎస్‌ఏ, యూకే, ఆస్ట్రేలియా. కెనడా, సింగాపూర్ దేశాలలో విద్యనభ్యసించే వారికి మాత్రమే వర్తిస్తుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 17న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద ఉన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయంలో జరిగే ఎంపికకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుంది.

స్వచ్ఛ ఆటో టిప్పర్, డ్రైవర్ కమ్ ఓనర్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్‌స్పోర్ట్స్: ప్రభుత్వం స్వచ్ఛ ఆటో టిప్పర్, డ్రైవర్ కమ్ ఓనర్ పథకాన్ని మున్సిపాలిటీల్లో అమలు చేస్తోందని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు షెడ్యూల్, కులాలు, తెగలు, రిక్ష కార్మికులు, ఆటో డ్రైవర్, బీపీఎల్ కుటుంబానికి చెందిన వారై ఉండాలన్నారు. అభ్యర్థికి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ప్రతీ రోజు కనీసం 800 ఇళ్ల నుంచి చెత్తను ఆటో ద్వారా, 1200 ఇళ్ల నుంచి చెత్తను ట్రాక్టర్ ద్వారా సేకరించి డంప్ యార్డుకు చేరవేయాలన్నారు. డిజిల్ ఖర్చులు ఆటో యాజమాని భరించాల్సి ఉంటుందన్నారు. సేకరించిన చెత్తను పోడి, తడి చెత్తగా వేరు చేసి ఉంచాలన్నారు. వారి వారికి కేటాయించిన వార్డుల్లో ప్రతి ఇంటి నుంచి ప్రతినెలా రుసుము వసూలు చేయాలన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఆటో, ట్రాక్టర్ రుణం ఇప్పించేందుకు మున్సిపాలిటీ సహకరిస్తుందన్నారు. వారికి కేటాయించిన గృహాల నుంచి వచ్చిన మొత్తం నుంచి బ్యాంకుకు వారే చెల్లించాలని ఆయన తెలిపారు. లోన్ పూర్తైన తరువాత ఆటోకు వారే యాజమానులవుతారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో దరఖాస్తులను ఈ నెల 11లోగా సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు డ్రైవింగ్ లైసెన్సు ఆధార్ కార్డు, రెండు ఫాస్‌పోర్టు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డును దరఖాస్తు ఫారానికి జత చేయాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.



సినిమా గైడ్ నిర్మల్

తిరుమల: దండుపాళ్యం-2

వేంకటేశ్: గౌతమ్‌నందా

నారాయణ: ఫిదా

నీటి ఆందోళనకు శాశ్వత పరిష్కారమే పునరుజ్జీవం

● రూ. 1100 కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులు ● రేపటి సీఎం సభకు ప్రజలు భారీగా తరలిరావాలని మంత్రి అల్లోల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల

ఖానాపూర్: తాగు నీటి ఆందోళనలకు శాశ్వత పరిష్కారానికే సీఎం కేసీఆర్ తీసుకున్న అద్భుత నిర్ణయమే శ్రీరాంసాగర్ పునరుజ్జీవనమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏఎంకే పంక్షన్ హాల్‌లో మంగళవారం ఎమ్మెల్యే రేఖా అధ్యక్షతన టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మంత్రి అల్లోల, తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, టీఆర్‌ఎస్ నాయకుడు పైడిపల్లి రవీందర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేంధర్, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సారెస్పీ కింద ఉన్న 14లక్షల ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం నుంచి 60 టీఎంసీల నీటిని శ్రీరాంసాగర్‌కు చేర్చేందుకు రూ.1100 కోట్లతో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి సాగునీరు ఇవ్వడం కష్టమన్నారు. భవిష్యత్‌లో సదర్‌మాట్, సరస్వతీ, లక్ష్మి, కాకతీయ కాలువల ద్వారా రైతులకు అందించే సాగు నీరుతో నిర్మల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణలోని జిల్లాలన్నీ సస్యశ్యామలం అవుతాయన్నారు. ఈ కార్యక్రమాల శంకుస్థాపనకు రేపు సీఎం పోచంపాడ్‌కు వస్తున్నారని, ఖానాపూర్ నియోజకవర్గం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

● బిడ్డ పుట్టినప్పటి నుంచి స్థిర పడే వరకు ప్రభుత్వ పథకాలే ..

బిడ్డ పుట్టగానే కేసీఆర్ కిట్, ఆ బిడ్డ బంగారు భవిష్యత్ కోసం ఉన్నత చదువులకు గురుకుల పాఠశాలలు, పెళ్లీడుకు రాగానే కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆ జంట నివసించేందుకు డబుల్ బెడ్‌రూం ఇలా ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పింస్తోందని ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగాపాల చారి అన్నారు.

● నియోజకవర్గంపై సీఎం ప్రత్యేక దృష్టి

ఖానాపూర్ నియోజవర్గ అవృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే రేఖా అన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు సదర్‌మాట్ బ్యారేజీని మంజూరు చేసిందన్నారు. డి-27, డి- 28 కాల్వల సీసీ నిర్మాణానికి రూ.30 కోట్లను మంజూరయ్యాన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవంతో ఖానాపూర్, కడెం, జన్నారం మండలాల్లో ప్రతీ ఎకరానికి నీరందుంతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, నాయకులు రవీంధర్‌రావు, ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, ఎంపీపీ ఆకుల శోభారాణి, జడ్పీటీసీ సునిత, ఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, కడెం ఎంపీపీ భుక్య అమ్మి, ఖానాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, టీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంకం రాజేంధర్, మాజీ జడ్పీటీసీ రాము నాయక్, మండలాధ్యక్షుడు కిషోర్, నాయకులు గంగారావు, సురేష్, గజేంధర్, రాజారెడ్డి, ప్రదీప్, అజ్మీరా శంకర్ నాయక్, శోభన్ బాబు, చరణ్, సతీశ్, జన్నారపు శంకర్, అశోక్‌రావు, రాజేందర్ నాయక్ తదితరులున్నారు.



సభకు హాజరైన టీఆర్‌ఎస్ కార్యకర్తలు

విద్యార్థులు వ్యసనాలకు బానిసలైతే జీవితం అంధకారం

● దిలావర్‌పూర్ ప్రభుత్వ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

దిలావర్‌పూర్: విద్యార్థులు వ్యసనాలకు బానిసలైతే జీవితం అంధకారమేనని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అలెగ్జాండర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో మారక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోజూ ప్రచార మాధ్యమాల్లో మారక ద్రవ్యాలపై వస్తున్న వార్తలు చూస్తే దేశం ఎటూ పోతుందోనన్న భయం వేస్తోందని ప్రిన్సిపాల్ అలెగ్జాండర్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు రేపటి పౌరులుగా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. వ్యసనాల భారిన పడి కన్న వారి కలలను నాశనం చేయవద్దన్నారు. జల్సా జీవితం ఒక జీవితం కాదన్నారు. అనంతరం ఎస్‌ఐ యండి ఆసిఫ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్ నిర్మించుకోవచ్చని, డ్రగ్స్ వలలో చిక్కుకొని జీవితాన్ని పాడు చేసుకోవడం మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయాధికారి శ్రీదేవి, అధ్యాపకులు బాబురావు, కృష్ణ, సత్యనారాయణ, జైపాల్, శోభన్‌బాబు, శ్రీనివాస్, గణేష్, శ్రీలత, శ్రీ విద్య తదితరులున్నారు.



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

'సీఎం సభను విజయవంతం చేయాలి'

సోన్: రేపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన చేసేందుకు సీఎం కేసీఆర్ వస్తున్నందున సభను విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని టీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహినొద్దిన్ అన్నారు. మంగళవారం మండలంలోని సంగంపేట్, బొప్పారం, కూచన్‌పల్లి, లోకల్ వెల్మల్, సిద్దిలకుంటగ్రామాల్లో సీఎం సభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ రెడ్డి, పీఎసిఎస్ చైర్మన్ జీవన్ రెడ్డి, జాప్రాపూర్ సర్పంచ్ రమేష్ రెడి పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎయంసి చైర్మన్ దేవేంధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ప్యాట రాజేశ్వర్ రెడ్డి, నాయకులు విజయ్, సాగర్, గంగారాం, జీవన్‌రా వు, అజీం, కొంద్ర రమేష్, రమణారెడ్డి, పసీ, రాజు, సాగర్, తదితరులున్నారు.

మామడ: రేపు శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పనుల శంకుస్థాపనకు సీఎం కేసీఆర్ రానున్నారని, ఆ సభకు రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎద్దండి శ్రీకాంత్ రెడ్డి కోరారు. గ్రామ రైతులందరూ తప్పక రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో, శశికాంత్ రెడ్డి, స్వామి, శేఖర్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: రేపు నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని టీఆర్‌ఎస్ జిల్లా కార్యాదర్శి ఆడ్వాల రమేష్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రఘునంధన్ రెడ్డి అన్నారు. మంగళవారం టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి లక్ష్మణచాంద, చామన్‌పెల్లి, మునిపెల్లి, మల్లాపూర్ తదితర గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టీఆర్‌ఎస్ నాయకులు కొంద్ర నరేష్ రెడ్డి, గుజ్జారి గణేష్, క్రిష్ణారెడ్డి, శ్రీను, లింగారెడ్డి, సర్పంచులు బి నారాయణ, రాంరెడ్డి, శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ జహిరుద్దిన్ తదితరులున్నారు.

'ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి'

దిలావర్‌పూర్: అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివా సీ నాయక్‌పోడ్ సంఘం భవనం ముందు ఆదివాసీ జెండాను ఆ సంఘం మండల అధ్యక్షుడు దుప్పి పోశెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దికుంట నరేష్, తోట రమాకాంత్, సిద్దార్థ, తోట వీర య్య, రాములు, సాయన్న తదితరులున్నారు.

పెంబి: బుధవారం నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఆదివాసీ నాయకులు, ఆదివాసీ ప్రజలు, అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ జిల్లా అధ్యక్షులు ఆత్రం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు గోరి పెద్దయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి పెద్ద సంఖ్యలో ఆదివాసులు హాజరై విజయంతం చేయాలని వారు కోరారు

తట్టు, రూబెల్లా వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

దిలావర్‌పూర్: ఈ నెల 17 సెప్టెంబర్ 25 వరకు 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధి నిరోదక టీకాను వేయనున్నట్లు సీహెచ్‌వో రాజేశ్వర్ పాండే తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధి బాలికల విద్యాలయంలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒకే ఒక్క టీకాతో తట్టు రుబెల్లా వ్యాధులు రాకుండా నిరోధించవచ్చని రాజేశ్వర్ పాండే అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వేణురావు, రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ రమణా రెడ్డి, ఏఎన్‌ఎంలు సునీత, సుజాత, కేజీబీవీ ఎస్‌వో అపర్ణ పాల్గొన్నారు.

'అన్ని కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

దస్తూరాబాద్: ప్రభుత్వం అన్ని కుల వృత్తుల అభివృద్ధికి కృషి చేస్తుందని మండల నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు గొల్లపెల్లి శేఖర్ అన్నారు. సీఎం కేసీఆర్ రూ.250 కోట్లతో కుల వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొల్లపల్లి మల్లయ్య, గడ్డం రాజన్న, కార్యదర్శి గుండెపల్లి గంగన్న, గొల్లపల్లి వెంకటేశ్, సంతోష్, రమణ, తిరుపతి, రాజు, మల్లేష్, తదితరులున్నారు.

కూర్రగూడెం పాఠశాల విధులకు ఉపాధ్యాయుడి డుమ్మా

● గిరి బిడ్డలకు అందని విద్య ● మధ్యాహ్న భోజనం లేక విద్యార్థుల అవస్థలు



కుర్రగూడెంలోని ప్రాథమిక పాఠశాల


తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేని దృశ్యం

కడెం: మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని కుర్రగూడెం గ్రామంలోని గిరి బిడ్డలకు విద్య పూర్తిస్థాయిలో అందడం లేదు. విధులకు హాజరై విద్యాబోధన కొనసాగించాల్సిన ఉపాధ్యాయుడు చుట్టం చూపుగా వచ్చి వెళ్లిపోతున్నాడు. దీంతో అమాయక గిరి బిడ్డలకు విద్య అందని ద్రాక్షగానే మారింది. కుర్రగూడెం గిరిజన గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు 15 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలకు చెందిన సదరు ఉపాధ్యాయుడు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. నెలలో నాలుగు రోజులు ఇలా ఇచ్చి అలా వెళ్లిపోతున్నాడని వారు పేర్కొంటున్నారు. గ్రామానికి చెందిన యువకుడిని ప్రైవేటు వీవీగా నియమించి సదరు ఉపాధ్యాయుడు ఇంట్లో కూర్చుంటూ నెల నెలా జీతం తీసుకుంటున్నాడని స్థానికులు తెలుపుతున్నారు. విద్యార్థులు మధ్యాహ్నం వరకు పాఠశాలలో ఉండి వెళుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం కూడా విద్యార్థులకు అందనంత దూరంలో ఉంది. పాఠశాలకు పంపాల్సిన సన్నబియ్యాన్ని పంపించడం లేదు. పంపే దొడ్డు బియ్యాన్ని కూడా ఆయనకు ఇష్టం వచ్చినప్పుడు పంపిస్తున్నాడు. అదీ కూడా పూర్తి స్థాయిలో కాకుండా అరకొరగా పంపించి చేతులు దులుపుకుంటున్నాడు. మధ్యాహ్న భోజన కార్మికురాలు దొడ్డ బియ్యం వచ్చినప్పుడు తనకు వచ్చే వెయ్యి రూపాయలతో పప్పు, కూరగాయలు తెచ్చి మధ్యాహ్న భోజనం వండి పెడుతుంది. బియ్యం లేనప్పుడు విద్యార్థులు ఇంటికి వెళ్లి తినాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంత తతంగం జరుగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని, ఆయన స్థానంలో వేరే ఉపాధ్యాయున్ని నియమించి గిరిజన విద్యార్థులకు విద్యను అందించాలని గిరిజన గ్రామస్థులు కోరుతున్నారు.

అన్నం పెట్టడం లేదు..

పాఠశాలలో మధ్యాహ్నం అన్నం పెడతలేరు. ఇంటికి వెళ్లి తింటున్నాం. ఎప్పుడో ఒకసారి బియ్యం వస్తే పెడతారు. లేకపోతే ఇంటికాన్నే తింటాం. - **జాడన్న, విద్యార్థి**



సారూ.. ఎప్పుడన్న ఒకసారి వస్తడు

మా పాఠశాలకు సారు ఎప్పుడన్న ఒకసారి వస్తడు. ఊళ్లో ఉన్న గంగారాం సారే మాకు చదువు చెబుతడు. పొద్దున వచ్చి మధ్యాహ్నం ఇంటికి పోతాం. - **గంగామణి, విద్యార్థి**



దస్తూరాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం

దస్తూరాబాద్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం శ్రీ సేవాలాల్ హస్పిటల్ ఉట్నూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సంతోష్, జోత్న్న ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజర్ల గంగామణి, నాయకులు రాజేశం, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజ నర్సయ్య, గోడిసిర్యాల్, టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లికొండ మల్లేష్ తదితరులున్నారు.

బీజేపీ మండల కమిటీ సమావేశం

పెంబి: మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల సత్తన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పించన్ యోజన సుకన్య సంవృద్ధి యోజన, జన్‌ధన్ యోజన తదితర పథకాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకే పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఉపాధ్యక్షులు రాజు, పాండురంగ్, రాకేష్, రాజేందర్, భూమేష్, తదితరులున్నారు.

సీపీఎస్ పెంఛన్ విధానాన్ని రద్దు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

కడెం: రాష్ట్రంలో ఉపాధ్యాయులకు అమలవుతున్న కంట్రిబ్యూటరీ పించన్ విధానాన్ని రద్దు చేసి పాత పించన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి నియమింపబడిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సీపీఎస్ పించన్ విధానం అమలవుతుందని, దీంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మహేంద్రచారి, ఆకుల రాజేశ్వర్, రాజేశ్ నాయక్, నర్సయ్య, ఆమరవేణి వెంకట రమణ, వెంకటి, నరేష్ కుమార్, చిన్నయ్య తదితరులున్నారు.

సీఎం సభాస్థలిని పరిశీలించిన 'ఈటల'


సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి ఈటల, టీఆర్‌నేత శ్రీహరిరావు

సోన్: రేపు పోచంపాడ్‌లో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో పాటు జిల్లాకు చెందిన మాజీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, టీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ నిర్మల్ జిల్లా నుంచి సీఎం కేసీఆర్ సభకు అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులను, రైతులను తరలిరావాలని సూచించారు.

ఐదవ రోజుకు చేరిన బీజేపీ రిలే దీక్షలు

నిర్మల్‌టౌన్: ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దంటూ చేపట్టిన రిలే నిరాహర దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం ఈ రిలే నిరాహర దీక్షల్లో సోన్ మండల బీజేపీ అధ్యక్షుడు నరేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సాగర్, దాసు, ప్రశాంత్, పరమేశ్వర్, మోహన్ పాల్గొన్నారు. వీరికి మద్దతుగా భూమయ్య, మల్లేష్, మురళీధర్, ఆడెపు సుధాకర్, అంజు కుమార్ రెడ్డి, రాజేందర్, శ్రావణ్ రెడ్డి, సతీశ్, ప్రకాష్, నరేష్, ప్రభాకర్‌లు మద్దతు పలికారు.

కరెంట్ సరఫరా చేయాలని రైతుల రాస్తారోకో


పోలీసులకు సమస్యను వివరిస్తున్న రైతులు

ఖానాపూర్ రూరల్: పంటలు ఎండిపోతున్నాయని, కరెంటును సరఫరా చేయాలని మండలంలోని సత్తన్‌పల్లి, రాంరెడ్డిపల్లి గ్రామ రైతులు మంగళవారం సాయంత్రం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన చేయడంతో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. మూడు రోజుల నుంచి త్రీఫేజ్ కరెంటు వ్యవసాయానికి సరఫరాను నిలిపి వేశారని, వరినారు మడులు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వీడీసీ అధ్యక్షుడు అల్లి రాజమల్లయ్య, మాజీ ఎంపీటీసీ నాసారి రెడ్డి రాజన్న, మాజీ సర్పంచ్ మేకర్తి సత్యనారాయణ, గోపీ నాయక్, గంగారెడ్డి మాట్లాడుతూ నెల రోజుల క్రితం కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, గోసంపల్లె నుంచి లైన్ కాకుండా ఖానాపూర్ నుంచి లైన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించామని తెలిపారు. మూడు రోజుల నుంచి పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపి వేశారని గ్రామంలో కూడా కరెంటు లేదని రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. మంగళవారం ఎఈ ఖానాపూర్ నుంచి లైన్ వెస్తామని చెప్పి వేయలేదన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐలు వినయ్, సంజీవ్, బాలకృష్ణ సంఘటన స్థలానికి వచ్చి రైతులను సముదాయించారు. విద్యుత్ శాఖ ఎడి రామకృష్ణ, ఎఈ గంగ జనార్ధన్ సంఘటన స్థలానికి రావాలని రైతులు డిమాండ్ చేయగా అధికారులు వచ్చి రైతులతో మాట్లాడారు. యధావిధిగా విద్యుత్‌ను సరఫరా చేస్తామని, అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉప సర్పంచ్ భూమారెడ్డి, మహేశ్, శ్రీను, రాజేశ్, గంగాధర్, నవీన్, మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్, తదితరులున్నారు

'వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించాలి'


వినతి పత్రం అందిస్తున్న వీఆర్‌వోలు

పెంబి: వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మండల వీఆర్‌వోలు తహసీల్దార్ నూనె ప్రభాకర్‌కు వినతి పత్రం అందించారు. అదనపు గ్రామాల బాధ్యతలను అప్పగించినందున ఇంచార్జీ అలవెన్స్ మంజూరు చేయాలని, వీఆర్‌వోలందరికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని, అదే విధంగా పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు రాజేందర్, రమేష్ తదితరులున్నారు.

కడెం: వీఆర్‌వోల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కడెం వీఆర్‌వోల సంఘం మండల అధ్యక్షుడు మోహన్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ నర్సయ్యకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఇళ్ల స్థలాలు, పదోన్నతులు, అలవెన్సులు ఇవ్వాలని కోరారు. వీఆర్‌వోల సంఘం నాయకులు నర్సయ్య, సర్తాజ్, గంగాధర్, నర్సయ్య, హనుమంతరావు, కవిత, ప్రశాంతి, తదితరులున్నారు.

రాథోడ్ రమేష్‌పై పోలీసులకు ఫిర్యాదు

● ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆందోళన


రాథోడ్‌పై ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే రేఖా

ఖానాపూర్: మాజీ ఎంపీ రాథోడ్ తనను అసభ్యకర పదజాలంతో దూషించాడని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఎం కేసీఆర్ సభ కోసం ఖానాపూర్‌లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముందర ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్‌ను రాథోడ్ చేయిపట్టి లాగడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇదేమని తాను ప్రశ్నిస్తే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ అధికారి ప్రతినిధి వేణుగోపాలచారి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, రవీందర్‌రావు, ఎంపీపీ శోభ రాణి ముందే తనను బెదిరించాడని ఆమె ఆరోపించారు. రాథోడ్‌తో తనకు ప్రాణహాని ఉందన్నారు. ఆమె వెంట ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ రాము నాయక్, టీఆర్ఎస్ నాయకులు కిషోర్, పుప్పాల శంకర్ తదితరులున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో రాఖీ సంబరాలు

పెంబి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాఖీ పండుగను తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ జాగృతి ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ గుడిసె సంపూర్ణ తహసీల్దార్ నూనె ప్రభాకర్‌కు రాఖీ కట్టి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో తెలంగాణ జాగృతి కో కన్వీనర్ జాను, నాగలక్ష్మి తదితరులున్నారు.

ఘనంగా అన్నాబావు సాఠె జయంతి

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో మంగళవారం సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠె జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, నాయకులు బాజా భజంత్రీలతో ప్రధాన రహదారిపై కూడలి వద్ద ఉన్న అన్నాబావు సాఠె విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ గ్రామ సర్పంచ్ లక్ష్మీముత్యంరెడ్డి, ఉపసర్పంచ్ రాంకుమార్, ఎంపీటీసీ అన్నాబావు సాఠె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్, ఎల్లన్న, కిషన్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముథోల్‌లో పాఠశాల ఎదుట విద్యార్థుల ధర్నా

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌లోని కసాబ్‌గల్లిలో గల ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా వంతుల వారిగా డ్యూటీ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం పాఠశాల ఎదుట విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. సమయ పాలన పాటించక పోవడంతో విద్యార్థులకు నష్టం కలుగుతుందని పలుమార్లు విన్నవించినా ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని పోషకులు ఆరోపించారు. సుమారు అర గంట సేపు నిరసన వ్యక్త పరిచారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నజీర్ ఐమద్, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సోనారిలో ముగిసిన సప్తమి వేడుకలు

కుభీర్: మండలంలోని సోనారి శ్రీ సాయిబాబా ఆలయంలో అఖండ సాయినామ సప్తమి వేడుకలు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకం, అర్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజనలు, భక్తిగేయాలను ఆలపిస్తూ మహిళలు మంగళహారతులతో ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద ఎత్తున్న అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద గల శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మండల గిరిజనులు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వసంత్ నాయక్, దేవా, నాందేవ్, గంగాధర్, గణేష్‌లు పాల్గొన్నారు.

వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించాలి

భైంసా: వీఆర్‌వోలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. న్యాయ బద్ధంగా ఉన్న వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు గాను వీఆర్‌వో కార్యాలయాలకు భవనాల నిర్మాణాలను చేపట్టి ఫర్నిచర్, స్టేషనరి సమకూర్చాలన్నారు. ఆకాల మరణంతో చెందిన వీఆర్‌వోల కుటుంబాలలో ఇతర ప్రభుత్వ శాఖలలో అమలు చేస్తున్న విధంగా విద్యార్హత లేకుండా కారుణ్య నియమకాలు చేపట్టాలనే, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా డివిజన్ వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు కృష్ణ, నిర్మల్ డివిజన్ కార్యదర్శి వి. గంగాధర్, ఉపాధ్యక్షులు డి. నర్సయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.మోహన్‌లతో పాటు డివిజన్ పరిధిలోని ఆయా మండలాల వీఆర్‌వోల సంఘం ప్రతినిధులు ఉన్నారు.

కుభీర్‌లో..

కుభీర్: వీఆర్‌వోల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల వీఆర్‌వోలు తహసీల్దార్ శ్రీకాంత్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంత్‌రెడ్డి, రామయ్య, వీఆర్‌వోలు ముత్తన్న, రామారావు, లస్మన్న, సంబాజీ, నర్సయ్య, సర్వేయర్ విలాస్‌లున్నారు.

బాసరలో..

బాసర: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాసర మండలానికి చెందిన వీఆర్‌వోలు స్థానిక తహసీల్దార్ వెంకటరమణకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వీఆర్‌వోల సంఘం పిలుపు మేరకు ఈ వినతి పత్రాన్ని సమర్పించినట్లు భైంసా డివిజన్ వీఆర్‌వోల సంఘం కార్యదర్శి కిషన్‌రావు తెలిపారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: గ్రామ రెవెన్యూ అధికారులుగా పని చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వీఆర్‌వోలు ఆర్ఐ మోహన్‌సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు రాజేష్‌గౌడ్, లక్ష్మణ్, దేవ్‌రావు, సురేష్, జయకర్‌లు పాల్గొన్నారు. అదే విధంగా కుంటాల మండల కేంద్రంలో వీఆర్‌వోలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఉప తహసీల్దార్ ఆజీజ్‌ఖాన్‌కు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు నాగేష్, వీఆర్‌వోలు సంతోష్, నవీన్‌సింగ్, అశోక్ లు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

లోకేశ్వరం: మండల కేంద్రం లోకేశ్వరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు మంగళవారం డాక్టర్ రాజశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలన్నారు. అలాగే ఆరోగ్యలక్ష్మి, ప్రధాన మంత్రి మాతృత్వ సమృద్ధి పథకంలో భాగంగా గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు కృపారాణి, రోహిదాస్, ఏఎన్‌ఎంలున్నారు. కుంటాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ పుష్పలత, స్వప్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్: విద్యార్థులు విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజ అభ్యున్నతి కోసం జరిగే కృషిలో పాల్గొనాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని గీర్వాణీ, జాగృతి, శ్రద్ధ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(టీఆర్ఎస్వీ) సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు చదువుకునేందుకు డబ్బులు లేక పడే బాధలను ప్రభుత్వం దూరం చేసేందుకే గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తలిదండ్రులు కన్నకలలను సహకారం చేయాలన్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. జాగృతి కళాశాలలో హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ముథోల్‌లోని మహాలక్ష్మి ఆలయం నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆ రోడ్డుకు మరమ్మత్తులు త్వరలో చేయిస్తామని హామినిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియంలో అధ్యాపకుల కొరతతో పాటు పలు సమస్యల గురించి విద్యార్థులు, నాయకులు విన్నవించడంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే గీర్వాణీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని దాస లక్ష్మి పాడిన తెలంగాణ పాట అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే విద్యార్థినీని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ ఉపాధ్యక్షుడు ఉబెదుల్లాఖాన్, గీర్వాణీ కాళాశాల డైరక్టర్, కరస్పాండెంట్‌లు భీంరావు దేశ్‌ముఖ్, బాలనంద్‌దేశ్‌ముఖ్, ప్రిన్సిపల్ వినాయక్‌రావు, జాగృతి, శ్రద్ధ కళాశాలల డైరక్టర్ ప్రిన్సిపల్‌లు పోతన్నయాదవ్, లక్ష్మణ్, రవీందర్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు నాయకులు సాయిబాబా, జైభీం, ఆరీఫ్, సుధాకర్, నల్ల విఠల్‌రెడ్డి, గౌతమ్, బాబారావు, విద్యార్థులున్నారు.


భైంసాలో విగ్రహ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, తదితరులు

అన్నబావు సాఠే ఆదర్శనీయుడు..

భైంసా: సాహిత్య రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన అన్నాబావు సాఠే ఆదర్శనీయుడని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతి భవన సమీపంలో జరిగిన అన్నబావు సాఠే 98వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తన జీవిత కాలంలో అన్నబావు సాఠే మార్గదర్శకమైన తీరుతో సమాజోద్ధరణకు అంకితభావంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా పాటుపడ్డాడన్నారు. ఈ సందర్భంగా అన్నబావు సాఠే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు గడ్డం తుకారాం, కత్తి బాబు, టీఆర్ఎస్ ప్రతినిధులు మురళిగౌడ్, గౌర శ్రీనివాస్, గౌతం పింగ్లే, గిరిధర్ జంగ్మే అన్నాబావు సాఠే భైంసా పట్టణ కమిటీ ప్రతినిధులు అడెల్లు, మారుతి, సాహేబ్‌రావు, అశోక్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పట్టణంలోని పలువురికి ముథోల్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. స్థానిక విశ్రాంతి భవనం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బాధిత కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామస్తులు..

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామానికి ఎత్తిపోతల పథకం మంజూరయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ కుంట రాజేశ్వర్, గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని ఆయన నివాసంలో గ్రామస్తుల కలిసి కృతజ్ఞతలు తెలిపి గ్రామస్తులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడారు. ఎత్తిపోతల పథకం పనులను త్వరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌రావు, ఆత్మ చైర్మన్ రవీందర్‌రావు, అశోక్ నాయకులు భీంరావులున్నారు.

రక్తదానంపై అపోహలను వీడాలి

● ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి కాశీనాథ్

భైంసా: రక్త దానం చేయడం వలన ఆరోగ్యాలకు ఎలాంటి అనార్థాలు జరుగవని, ఈ ప్రక్రియకు సంబంధించి అపోహలను విడనాడాలని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ సూచించారు. మంగళవారం అనసూయ పవర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 100 మంది యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి దాతలుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేటి రోజుల్లో రక్తదానం మహా ధానంగా మారిందన్నారు. రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతీ యువకులు చైతన్యవంతులై ఆపద సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనసూయ పవర్ చారిటబుల్ ట్రస్టు బ్లడ్ డోనేషన్ గ్రూప్ ఇన్‌ఛార్జీ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్ సూచన మేరకు 100 మంది యువకులు ఆపద సమయంలో ఉన్న వారికి రక్తాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. వారందరితో జాబితా రూపొందించి ఏరియా ఆసుపత్రి నిర్వాహణాధికారులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు అందిస్తున్నామన్నారు. ఎలాంటి సమయంలోనైనా జాబితాలోని సభ్యులు రక్తాన్ని ధానంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు రజనీకాంత్, విజయ్‌కుమార్, ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ముత్యంరెడ్డి, డాక్టర్ రామకృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.


రక్తదాతల వివరాల పోస్టర్లను విడుదల చేస్తున్న వైద్యాధికారులు

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

లోకేశ్వరం(కుంటాల): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాని కేంద్ర విత్తనాభివృద్ధి సంస్థ పాలక మండలి సభ్యులు అయ్యన్న గారి భూమయ్య అన్నారు. మండల కేంద్రం కుంటాలలో మంగళవారం నిర్వహించిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సకల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో రుణాలు అందించడం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పడం కాకుండా ఈ యేడాది నుండే ఎకరానికి రూ.8వేల చొప్పున వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మణ్‌పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జుట్టు వెంకట రమణ, నరేందర్, నాయకులు లక్ష్మారెడ్డి, సత్తయ్య, గజేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, రమణలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి


రమేష్, ఎస్ఐ, లోకేశ్వరం.

ఆంధ్రజ్యోతి: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మీరు తీసుకునే చర్యలేమిటి..?

ఎస్ఐ: మండలంలో శాంతి భద్రతల కోసం ప్రతీ రోజు గ్రామాల్లో రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తున్నాం. అలాగే గ్రామానికి ఒక పోలీస్ అధికారిని నియమించాం. ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడున్నారు..?

ఎస్ఐ: రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతీ రోజు వాహనాల తనిఖీలను చేపడుతున్నాం. ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలి. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తున్నాం. వాహనానికి సంబంధించి ధృవీకరణ పత్రాలు ఖచ్చితంగా కలిగి ఉండాలి.

ఆంధ్రజ్యోతి: దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ఎస్ఐ: దొంగతనాల నివారణ కోసం ప్రతీ రోజు రాత్రి వేళలో మండలంలోని గ్రామాల్లో గస్తీ నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో ఎవరైన అపరిచిత వ్యక్తులు సంచరిస్తే ప్రజలు పోలీసలుకు సమాచారమివ్వాలి.

-లోకేశ్వరం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రులతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'



కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్‌జ్యోతికి వినతి పత్రం ఇస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

నస్పూర్ : గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రులు సాధ్వీ నిరంజన్ జ్యోతి, పెన్షన్ కులాపికి తెలంగాణ గంగపుత్ర సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు సోమవారం ఢిల్లీలో కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో గంగపుత్రులు ఎస్టీలుగా, నాలుగు రాష్ట్రాల్లో ఎస్సీలుగా కొనసాగుతున్నారని వివరించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబర్ లో మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించాలని తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక ఇచ్చారన్నారు. అప్పటి నుంచి అది పెండింగ్‌లోనే ఉండిపోయిందని, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో దశల వారీగా జాబితాలను మార్చినప్పటికీ తమకు ఎస్టీలో కాని, ఎస్సీలో కాని ఎందులోనూ చోటు దొరకలేదని నాయకులు మంత్రులకు వివరించారు. ఈ పార్లమెంట్ సమావేశంలో తమను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా బిల్లు ప్రవేశపెట్టాలని మంత్రులను కోరారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గంగపుత్ర సంఘం అధికార ప్రతినిధి గుమ్ముల శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు, నాయకులు నర్సింగరావు, తోకల అవినాష్, అంజి, ఊటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ధర్నా



డీఈవో రవికాంత్‌రావుకు వినతి ప్రతం ఇస్తున్న ఎన్‌టీఎస్‌ఎఫ్ నాయకులు

మంచిర్యాల టౌన్: ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్‌టీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డీఈవో రవికాంత్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకానికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల విషయంలో నియంత్రణ చట్టం అమలుకావడంలేదని, జీఓ నెం. 42 ఉన్నా అనే అనుమానం కలుగుతోందన్నారు. అధికారులు స్పందించి అధిక ఫీజుల దోపిడీని అరికట్టడంతోపాటు సంబంధిత విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గిల్లపెల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు ఎండి అజ్మత్‌ఖాన్, నాయకులు నవీన్, శశి, కార్తీక్, రాకేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

13న ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

మంచిర్యాల టౌన్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలను ఈ నెల 13న నస్పూర్ మండలం సిసిసిలోని మార్టిన్స్ గ్రామర్ హస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, కార్యదర్శి కనపర్తి రమేష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్ -19 బాల, బాలికల విభాగంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్, 10వ తరగతి మార్కుల జాబితాతోపాటు 2 ఫొటోలతో పీఈటీ శ్రీధర్‌కు రిపోర్టు చేయాలని కోరారు. వివరాలకు 9866395859 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రారంభమైన ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్

బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీఎస్ ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభం అయింది. ఉదయం 9గంటలకు ప్రారంభమైన కౌన్సిలింగ్ 1వ ర్యాంకు నుంచి చివరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. ఈ కౌన్సెలింగ్‌కు 48 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి హాజర య్యారు. కాగా నేడు ఉదయం 9గంటలకు రెండో రోజు కౌన్సెలింగ్ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బీ కరుణకుమార్ తెలిపారు.

బీజేపీలో యువకుల చేరిక

నెన్నెల: మండలంలోని నందులపల్లిలో 20 మంది యువకులు మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ నియోజకవర్గ నాయకుడు ఏమాజి యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని ఏమాజి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బాధ్యులు శైలెందర్ సింగ్, జిల్లా కార్యదర్శి కోయిల్‌కార్ గోవర్ధన్, నాయకులు కోడె సత్యనారాయణ రెడ్డి, కామెర లక్ష్మణ్, దుర్గం వసంత్ పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపుల ఏర్పాటు

● మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యం ● ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



విద్యుత్ రక్షిత నీటిపంపును ప్రారంభిస్తున్న విప్ నల్లాల ఓదెలు

మందమర్రి: తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపులను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి విద్యుత్ మోటార్లను అమరుస్తున్నామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తెలిపారు. మంగళవారం 1వ వార్డు యాపల్ ఏరియాలో విద్యుత్ రక్షిత నీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గత పాలకులు ఎప్పుడు కూడా మున్సిపాలిటీ ప్రజలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి కోట్ల నిధులతో వార్డుల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవలే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసామన్నారు. వెంటనే మంత్రి మూడు కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఆ నిధులతో రోడ్లు, డ్రైనేజీలతోపాటు అవసరమైతే తాగునీటి సమస్య ఉన్నచోట చేతి పంపును ఏర్పాటు చేసి విద్యుత్ మోటార్లను అమరుస్తామన్నారు. ఎమ్మెల్యే నిధులతో మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో చేతి పంపులకు విద్యుత్ మోటార్లు అందజేశామని ఎవరూ కష్టపడకుండా సులువుగా నీరు పట్టుకునే విధంగా చర్యలు చేపట్టామన్నా రు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుం డ పని చేయడమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్ ప్రభాకర్, చేకూరి సత్యనారాయణ రెడ్డి, ఎండీ అబ్బాస్, మీనం మల్లయ్య, వార్డు అధ్యక్షులు వేముల నర్సయ్య, అధ్యక్షురాలు అమృత రమాదేవి, మైనార్టీ నాయకులు ఎండీ ఖలీం, అఖిలేష్‌పాండే, ఎండీ కరీం, పాని, తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో తెగని పంచాయితీ!

● మంత్రి అల్లోల సమక్షంలోనే ఎమ్మెల్యే రేఖా, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ వాగ్వాదం ● పోలీస్ స్టేషన్‌లో రాథోడ్‌పై ఎమ్మెల్యే ఫిర్యాదు



విశ్రాంతి భవనం ఎదుట ఇరు వర్గాల కార్యకర్తలు నినాదాలు చేస్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

అధికార టీఆర్ఎస్ పార్టీలో గ్రూపు విభేదాలు ఇంకా సమసిపోవడం లేదు. జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఆధిపత్య పోరుకు అంతులేకుండా పోతోంది. గత కొంతకాలం నుంచి అధికార పార్టీ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికీ ఈ విభేదాలను చల్లార్చే ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు. చిలికిచిలికి గాలివాన లాగా టీఆర్ఎస్ పార్టీలో ఈ కీచులాటలు ఆ పార్టీని పరోక్షంగా బలహీన పరుస్తున్నాయి. మంగళవారం ఖానాపూర్ టీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య సాగిన ఆధిపత్య పోరు సర్వత్రా చర్చనీయాంశమైంది. మంత్రి అల్లోల సమక్షంలోనే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ వర్గీయులు పరస్పరం ప్రత్యారోపణలతో దూషించుకున్నారు. ఈ ఘటన విభేదాలకు సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ నెల 10న పోచంపాడ్‌లో జరిగే సీఎం సభకు జన సమీకరణ కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం అధికార పార్టీ గ్రూపు విభేధాలకు వేధికగా నిలిచింది. ఎమ్మెల్యే రేఖా వర్గీయులు, మాజీ ఎంపీ రాథోడ్ వర్గీయులు ఒక దశలో నువ్వెంతంటే నువ్వెంతా అనే స్థాయిలో దూషణలకు దిగారు. పోటా పోటీగా తమ నేతలకు అనుకూలంగా కార్యకర్తలు నినాదాలను చేస్తూ హోరెత్తించారు. ఆ గ్రూపు తగదాలను చూసి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఒక దశలో నివ్వెరపోవాల్సి రావడం గమనార్హం. ఇటీవలే రాథోడ్ రమేష్ తెలుగుదేశం, పడిపైడి రవీంధర్ రవీంధర్ కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచే విభేదాలు మొదలయ్యాయి. ఖానాపూర్‌లోనే కాకుండా నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో కూడా అధికార పార్టీలో బహిరంగంగా కాకుండా అంతర్గతంగా నేతల మధ్య తీవ్రమైన విభేదాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఖానాపూర్‌లో జరిగిన గోడవల సమాచారాన్ని ఇంటలిజెన్స్ వర్గాలు అప్పటికప్పుడే సీఎం కేసీఆర్‌కు నివేధించినట్లు సమాచారం. కాగా తన పట్ల రాథోడ్ రమేష్ అనుచితంగా ప్రవర్తించాడంటూ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

● ఖానాపూర్‌లో పతాక స్థాయికి

ఖానాపూర్ సెగ్మెంట్‌లో అధికార టీఆర్ఎస్ పార్టీకి గ్రూపు విభేధాలు గుదిబండగా మారాయి. మొదటి నుంచి ఇక్కడి ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్‌కు వ్యతిరేఖ వర్గం ఉన్నప్పటికీ ఇటీవలే రమేష్ రాథోడ్, రవీంధర్‌రావు ఆ పార్టీలో చేరడం విభేధాలకు మరింత ఆజ్యం పోసినట్లయిందంటున్నారు. పార్టీ శ్రేణులను ఏక తాటిపైకి తేవడమే కాకుండా వారిలో ఉత్సాహం నింపేందుకు ఏర్పాటు చేసిన సమావేశం ఇక్కడి విభేదాలకు వేధికయ్యింది. రాథోడ్, రేఖా వర్గీయులు హోరాహోరీగా తలపడేందుకు సిద్దమయ్యారంటే పరిస్థితి చేయిదాటిందని అంటున్నారు. సభావేదికపై ఎమ్మెల్యే రేఖా చేసిన ప్రసంగం సైతం మనస్పర్థలు, ఆధిపత్య పోరును బహిర్గంతం చేసిందంటున్నారు. ప్రస్తుతం ఇక్కడ మూడు స్థంభాలాట పరిస్థితిగా మారిందని చెబుతున్నారు. రమేష్ రాథోడ్‌పై ఎమ్మెల్యే రేఖా పోలీసులకు ఫిర్యాదు చేయడం పెరిగిన అంతరానికి పరాకాష్టగా చెబుతున్నారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్వయంగా ఇరు వర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి నా ఫలితం కనిపించలేదు. అంత కు ముందు స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనంలో కూడా ఇరు వర్గాలు వాగ్వివాదానికి దిగాయి. మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశం గ్రూపు తగాదాల కు మరింత ఆజ్యం పోసినట్లయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● నిర్మల్, ముథోల్‌లలోనూ అదే పరిస్థితి

జిల్లాలోని ముథోల్, నిర్మల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందంటున్నారు. నిర్మల్‌లో ఇటీవల నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ శ్రీహరిరావు వర్గీయులు హాజరు కాలేదు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ హాజరయ్యారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీహరిరావుల మధ్య భేదాభిప్రాయాలుగా త్రీవంగా కొనసాగుతున్నసంగతి బహిరంగ రహస్యమే. అయితే అధిష్టానం సైతం వీరిద్దమరి మధ్య సయోధ్య కుదుర్చే ప్రయత్నాలు ఇప్పటికి జరగకపోవడం కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తుంది. అలాగే ముథోల్ సెగ్మెంట్‌లో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఢిల్లీలో అధికార ప్రతినిధి వేణుగోపాల చారిల మధ్య మొదటి నుంచి విభేదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల జరిగిన కార్యకర్తల సమావేశానికి వేణుగోపాల చారి హాజరుకాకపోవడం వెనక అంతర్యమేంటన్న సందేహాలు నెలకొంటున్నాయి. నిర్మల్‌లో మంత్రి అల్లోల వర్గీయులు, ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వర్గీయులు ఆధిపత్యం చెలాయిస్తూ సీనియర్ నేతలను, కార్యకర్తలను విస్మరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కొత్తగా పార్టీలో చేరిన వారికి అధికార పదవులు ఇవ్వడం, పార్టీ కార్యక్రమాలోనూ పదవులు కేటాయించడంతో సీనియర్‌లు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారంటున్నారు.

● సీఎం చెంతకు విభేదాల నివేదిక

నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న టీఆర్ఎస్ పార్టీ విభేదాల విషయం సీఎం కేసీఆర్‌కు ఇంటలిజెన్స్ వర్గాలు నివేదించినట్లు సమాచారం. మంగళవారం జరిగిన ఖానాపూర్ సంఘటననే కాకుండా నిర్మల్‌లో సీనియర్ నేతలు గైర్హాజరు విషయాన్ని కూడా ఇంటలిజెన్స్ వర్గాలు సీఎం దృష్టికి తీసుకుపోయినట్లు తెలిసింది. ఈ నెల 10న పోచంపాడ్‌కు రానున్న సీఎం స్థానిక నేతలతో గ్రూపు విభేధాలపై చర్చించనున్నట్లు ఆ పార్టీలోని సీనియర్‌లు పేర్కొంటుండడం గమనార్హం.

'ప్రభుత్వ రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలి'



రాష్ట్ర సదస్సుకు హాజరైన జిల్లా నాయీ బ్రాహ్మణులు

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్రంలో వెనుకబడి ఉన్న నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రులు జోగు రామన్న, శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష రుణసద్వినియోగం, మోడల్ షోరూం, నూతన పరికరాల, ఆధునిక యంత్రాల వినియోగంపై నాయిబ్రాహ్మణులకు బేగంపేట్ ప్యాలెస్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా డిబిసీడబ్ల్యూవో మేఘనాథ్ సుమారు 20 మంది నాయి బ్రాహ్మణులతో సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో నాయి బ్రాహ్మణుల సౌకర్యాలు, సమస్యలను సభ్యులు మంత్రులకు వివరించారు. ఈ సదస్సుకు హాజరైన వారిలో జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చెర్లవార్ రవీందర్, ప్రధాన కార్యదర్శి లింగాల రాములు, సభ్యులు లింగంపెల్లి కృష్ణ తదితరులున్నారు.

కొనసాగుతున్న ట్రిపుల్‌ఐటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన



యూనివర్సిటీ గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

బాసర: బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్‌ఐటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన మంగళవారంతో 27వ రోజుకు చేరుకుంది. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలంటూ గత కొన్ని రోజుల నుండి నిరసన చేపడుతున్నారు. ప్రతిరోజు భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. మంగళవారం కూడా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే విధులను బహిష్కరించి సమ్మెకు దిగుతామని కాంట్రాక్ట్ అధ్యాపకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నేతలు శ్రీశైలం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

'వృద్ధులను కన్నవారిలా ఆదరించాలి'



మాట్లాడుతున్న కస్తాల ప్రేమల

ఆదిలాబాద్‌టౌన్: నా అనుకునే వారు ఉన్నా, లేని వారు వృద్ధాశ్రమంలో ఉంటున్నారని వారికి ఎటువంటి లోటు లేకుండా కన్న వారిలాగా ఆధరించాలని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కస్తాల ప్రేమల అన్నారు. మంగళవారం మావల మండలంలోని కేఆర్‌కే కాలనీలో సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహి ంచబడుతున్న వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించారు. కడుపున పుట్టిన వారు పట్టించుకోక ఇలా ఎందరో మంది వృద్ధులు రోడ్డున పడుతున్నారన్నారు. ఇది సరైంది కాదని ఇటువంటి వారికి ఆశ్రయం ఇచ్చి ఆదుకుంటున్న సెడ్స్ స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సురేందర్, సభ్యులు తదితరులున్నారు.

ఆటా అవార్డుకు సదానందం ఎంపిక

ఉట్నూర్ రూరల్: ఆటా ఇండియా అవార్డుకు ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిచాల సదానందం ఎంపికయ్యారు. ప్రపంచ ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 5న పవిత్ర పుణ్యక్షేత్రం అయిన భద్రాచల ంలో ఈ అవార్డు ప్రదానం చేయడం జరుగుతుందని ఆటా ఇండియా అధ్యక్షుడు శ్రీని వాసరావు తెలిపారు. 36 యేళ్లుగా ఉపా ధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసి గుర్తింపు తెచ్చుకున్న సదానందం సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేస్తున్నామన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా 1999, 2008లో ఎంపికయ్యాడు.

ఎస్సీ వర్గీకరణ చేయవద్దు

● టీసీమ్స్ కార్యకర్తల ధర్నా ● ఆర్డీవోకు మెమోరాండం అందజేత



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్యకర్తలు

ఉట్నూర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ చేయవద్దంటూ తెలంగాణ నేతకాని ఇన్కర్ మహార్ సంఘం(టీసీమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీసీమ్స్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ డిమాండ్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. మాల, నేతకానికులాలు ఎంతో వెనుకబడి ఉన్నాయని, స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా సరైన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని ఆరోపించారు. మాదిగ, సామాజికవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువైనందుకే వారు ఎస్సీలను విడగొట్టి మరింత లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికే దళిత ఉపకులాలు అత్యంత వె నుకబడి ఉన్నాయని, వర్గీకరణతో ఇంకా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న రిజర్వేషన్‌ను 22 శాతానికి పెంచాలని, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం అనుకూలంగా ఉంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో విద్యాసాగర్‌కు మెమోరాండం సమర్పించారు. అలుగునూరి రమేష్, ఎలమల మధుసుధాకర్, దేవానందం, బక్తు రాజన్న, మంత్రి కిషన్, బండి వెంకటి, దూట రాజేశ్వర్, జైపాల్, కొత్తపల్లి మహేందర్, జాడి రవీందర్, జాడి రాజిరెడ్డి, జునుగూరి రాజేశ్వర్, గొడిపల్లి నర్సయ్య, జాడి కేశవ్, జాడి ప్రవీణ్, బండారి వెంకటేష్, ముంజం రాజన్న, శోభన్, శంకర్, లక్ష్మణ్, మోహన్, మల్లేష్, ప్రభాకర్, రాజేశ్వర్, జాడి లక్ష్మీపతి, చిన్నపోశన్న, నడిపి పోశన్న. యాట మల్లేష్, డోల్ మధు, కరాడి మల్లేష్, అర్జున్, యేసన్న, డీ.రాజేశ్వర్, జే. పోశన్న, దుర్గం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కడెం ఆయకట్టుకు నీటి విడుదల



ప్రధాన కాలువకు నీరు విడుదల చేసిన దృశ్యం

కడెం: కడెం ఆయకట్టు పంటల కింద పంటల కోసం ప్రధాన కాలువ ద్వారా మంగళవారం అధికారులు నీటిని విడుదల చేశారు. గత పది రోజుల క్రితం నీటిని విడుదల చేసి నిలిపి వేశారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 700 అడుగులకు గాను 687 అడుగుల నీటిమట్టం ఉంది. కావున ప్రధాన కాలువ ద్వారా 600 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. మూడు రోజుల పాటు డిస్ట్రిబ్యూటరీ 22 నుంచి 42 వరకు మిగతా మూడు రోజులు డిస్ట్రిబ్యూటరీ 1 నుంచి 21 వరకు నీరందించనున్నారు. వర్షాలు కురిసి ప్రాజెక్ట్ నిండే వరకు మూడు రోజుల పాటు కింది ఆయకట్టుకు మరో మూడు రోజులు పై ఆయకట్టుకు నీరందించనున్నారు.

13న బాసరకు రానున్న ఎంపీ కవిత

బాసర: నిజామాబాద్ ఎంపీ కవిత ఈ నెల 13న బాసరకు రానున్నారని జాగృతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ చారి తెలిపారు. సరస్వతీ అమ్మవారి సన్నిదిలో పూజలు చేయనున్నారు. ఆమె రాక సందర్భంగా జిల్లాస్థాయి కవి సమ్మేళన కార్యక్రమాన్ని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామని అధ్యక్షుడు తెలిపారు.

డీ వార్మింగ్ డే విజయవంతానికి వైద్య శాఖ సన్నద్ధం

● ఆరోగ్య ఉప కేంద్రాలకు సరఫరా చేసిన ప్రచార సామగ్రి, మాత్రలు

భైంసా: ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన (డీ వార్మింగ్ డే)దినాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు ప్రణాళికబద్ధమైన చర్యలతో సన్నద్ధమయ్యారు. పీహెచ్‌సీల వారిగా వైద్యాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు, ఆరోగ్య సిబ్బందికి నులి పురుగు నిర్మూలన దినోత్సవ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా పిల్లలకు మాత్రలు వేసే విధానాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రస్తుతం సంబంధిత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను విస్తృత ప్రచారం కల్పించే దిశగా దృష్టి సారించారు. ప్రచార కార్యక్రమాన్ని



సరఫరా అయిన అల్బెండజోల్ మాత్రలు

చేపట్టేందుకు గాను సామాగ్రిని సరఫరా చేసింది. క్లస్టర్ల వారిగా ఫ్లెక్సీలు, కరపత్రాలు, పోస్టర్లతో పాటు అల్బెండజోల్ మాత్రలను సరఫరా చేసింది. మాత్రలను సంవత్సరం వయస్సు నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ మధ్యాహ్న భోజన అనంతరం అందించే విధంగా ప్రణాళికలు చేపట్టారు. జిల్లా పరిధిలోని పీహెచ్‌సీలకు దాదాపు 4లక్షల అల్బెండజోల్ మాత్రలను మాత్రలను సరఫరా చేయనున్నారు. వీటిని జిల్లాలో గల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అనంతరం అందించి మింగింప చేయనున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారుల పర్యావేక్షణలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పిల్లలకు మాత్రలు వేసే బాధ్యతలను నిర్వహించనున్నారు. ప్రచార సామాగ్రీలో భాగంగా ఫ్లెక్సీలు, నాలుగు రకాల పోస్టర్లతో పాటు కర పత్రాలను సరఫరా చేయాలని గావించారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయపు నిర్వాహణ సిబ్బంది సరఫరా అయిన మాత్రలను, ప్రచార సామాగ్రీని పీహెచ్‌సీ పరిధిలోని సబ్ సెంటర్ల వారిగా మంగళవారం పంపిణీ చేశారు.

జీఎస్టీ అమలుతో రాష్ట్రంపై రూ. 40వేల కోట్ల భారం

● టీఆర్ఎస్ అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి

నిర్మల్ కల్చరల్: కేంద్ర ప్రభుత్వం జూలై ఒకటి నుండి దేశ వ్యాప్తంగా వస్తు సేవల పన్ను అమలు చేయడంతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల భారం పడుతుందని, ఢిల్లీలో టీఆర్ఎస్ అధికార ప్రతినిధి డాక్టర్ వేణుగోపాలాచారి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ఐబీలో విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలోని రాష్ట్రాలకు ప్రజా ఉపయోగ పనులు వేర్వేరుగా ఉంటాయని పేర్కొన్నారు. జీఎస్టీ అమలుకు ముందు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ భగీరథ, డబుల్ బెడ్ రూం పథకాలకు 18శాతం నుండి 12శాతానికి తగ్గించినప్పటికీ ప్రభుత్వంపై 30 నుండి 40వేల కోట్లు భారం పడనుందన్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పథకాలపై జీఎస్టీ పన్ను తగ్గించాలని కేంద్రానికి వినతి చేశారమని తెలిపారు. సెప్టెంబర్ 9న జరిగే సమావేశంలో కేంద్రం సానుకూలంగా స్పందించనట్లయితే న్యాయ పోరాటం చేస్తామన్నారు. జీఎస్టీ పన్ను జూలై ఆ తర్వాత వాటికే వర్తింప


మాట్లాడుతున్న వేణుగోపాల చారి

జేయాలని కోరారు.

ఎస్సారెస్పీ ద్వారా 16 లక్షల ఎకరాలకు నీరు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని 16 లక్షల ఎకరాలకు నీరదించే ధ్యేయంగా పునరుజ్జీవ పథకాన్ని సీఎం కేసీఆర్ ఈ నెల 10న శంఖుస్థాపన చేస్తున్నట్లు వివరించారు. వెయ్య కోట్లతో 7 ఎత్తిపోతల పథకాల ద్వారా ఎస్సారెస్పీకి రీ పంపిణీ చేసి వచ్చే జూలై నుండి నీరందించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్టంలో ఎస్సారెస్పీ కనీసం మరమ్మత్తులకు నోచు కోలేక పోయిందన్నారు. గత 7 లక్షల ఎకరాలకు నీరందించగా అదనంగా 9 లక్షల ఎకరాలకు నీరందించే లక్ష్యంగా ప్రాజెక్టు పునరుజ్జీవం చేయనున్నట్టు పేర్కొన్నారు. 750 కోట్లతో లక్ష్మీకెనాల్, సరస్వతీ కెనాల్‌లను ఆధునీకరించనున్నట్లు చెప్పారు. డి-27 ద్వారా నిర్మల్ నియోజకవర్గానికి 50వేల ఎకరాలు, ముధోల్ నియోజకవర్గంలో 60వేల ఎకరాలకు నీరందడంతో పాటు కుప్టి వద్ద హైడల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు కుంటాల జలపాతం వద్ద పూర్తి స్థాయిలో నీరుంటుదని అన్నారు. ఈ నెల 10న ఎస్సారెస్పీ వద్ద జరిగే బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారని, శంఖుస్థాపన తర్వాత ప్రజలనుద్ధేశించి ప్రసంగిస్తారన్నారు. నిర్మల్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా తరలి వచ్చి సీఎం సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ఇతర నాయకులు ప్రణాళిక బద్ధంగా జన సమీకరణ జరుపాలన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతర పోరాటం'

ఖానాపూర్ రూరల్: ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసి, ప్రజలకు అండగా ఉంటామని ఏఐకేయంఎస్ జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య, సీపీఐ (యంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. రాజన్నలు అన్నారు. ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామ పంచాయితీ పరిధిలో గల రంగపేట కొత్తగూడెం గ్రామంలో మంగళవారం పార్టీ ఖానాపూర్ ఏరియా ముఖ్యుల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం అని, ప్రజలు ఎదుర్కుంటున్న భూసమస్య, డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమస్య ప్రభుత్వం హామి


మాట్లాడుతున్న నంది రామయ్య

ఇచ్చినా పెండింగ్‌లోనే ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి అమలు చేయాలన్నారు. ఖానాపూర్ పట్టణంలోని 110 ఎకరాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ముస్కె శంకర్, నాయకులు అడ్డగట్ల శంకర్, కుర్మ రాజన్న, తిరుపతి, జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, మంచికంటి లక్ష్మన్, బుచ్చన్న, మల్లేష్, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ పునరుజ్జీవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ

● నియోజక వర్గ నుంచి 20 వేల జనాల తరలింపునకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఏర్పాట్లు

● పట్టు ప్రదర్శించే దిశగా ముమ్మర సాధన

భైంసా: సీఎం కేసీఆర్ నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్‌లో గురువారం ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనుల శంకుస్థాపనను చేపట్టనున్న సందర్భాన్ని పురస్కరించుకొని జరుగనున్న బహిరంగ సభకు ముథోల్ నియోజకవర్గ పరిధి నుంచి భారీ సంఖ్యలో జనాన్ని తరలించేందుకు గాను టీఅర్ఎస్ ప్రతినిధులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం నుంచి 20 వేలకు పైగా జనాన్ని తరలించేందుకు గాను ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకున్నారు. ఒక్కో మండలానికి 25 బస్సులు మరో 75 వరకు ఇతర వాహనాలు కలిపి మొత్తం 100పైగా వాహనాల ద్వారా జనాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. మ


పార్టీ ప్రతినిధులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే

ంగళవారం దేగాం గ్రామంలోని తన స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల పార్టీ ప్రతి నిధులు, కార్యవర్గ సభ్యులతో బహిరంగ సభకు జనాన్ని తరలించే విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలోని ప్రతి గ్రామానికి నాలుగు నుంచి ఐదు వాహనాలు సమకూర్చి జనాన్ని తీసుకరావాల్సిందిగా పార్టీ ప్రతినిధులకు సూచించారు. బహిరంగ సభకు వచ్చే జనాలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, అవస్థల పాలవ్వకుండా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు గాను పార్టీ ప్రతినిధులు బాధ్య తాయుతంగా వ్యవహరించాలన్నారు. వాహనాల్లో అల్పాహారంతో పాటు నీటి వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోచంపాడ్ కార్యక్రమ ఇన్‌ఛార్జీలుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర మంత్రులు అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, ఈటెల రాజేందర్‌లు సోమవారం భైంసాలో పర్యటించి టీఆర్ఎస్ పార్టీ ముథోల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సారథ్యంలో జన సమీకరణ చేపట్టే విషయంలో దిశా, నిర్ధేశం చేశారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సైతం భారీ సంఖ్యలో జనాన్ని తరలించి ముఖ్యమంత్రి వద్ద తన పట్టును ప్రదర్శించేందుకు గాను చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జనాన్ని అధిక మొత్తంలో తరలించేందును పార్టీ గ్రామ ప్రతి నిధులు, ప్రజాప్రతినిధులను జాగ్రత్త పరిచారు.

లక్ష్యానికి మించి సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్‌టౌన్: స్వయం సహాయక గ్రూపులకు నిర్ధేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలంబరిది ఐకేపీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల మంజూరు, మండలాల వారిగా లక్ష్యం, సాధింపులపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాన్ని మించి మహిళ స్వయం సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేయాలని ఐకేపీ అధికారులు, బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఏ నెల లక్ష్యం ఆ నెలలో పూర్తి చేయాలన్నారు. ఆడిట్ అయినా రిపోర్టులను వెంటనే డీసీవోకు సమర్పించాలన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకు లింకేజీ మంజూరీలో ఏదైనా ఇబ్బంది ఉంటే లీడ్ డిస్టిక్ మేనేజర్లకు తెలియజేయాలన్నారు. ఏంసీపీలను బ్యాంకులకు అందజేయాలన్నారు. క్లస్టర్ కో-ఆర్డినేటర్లకు బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలాల వారిగా బ్యాంకు లింకేజీ రుణాలు లక్ష్యం ఎంత ఎన్ని గ్రూపులకు రుణాలు మంజూరు చేశారని సమీక్షించారు. ఆనంతరం ఎంపీడీవో, ఏపీఎం, పోస్టల్ శాఖ అధికారులతో ఆసరా పెన్షన్లు, ఉపాధి హామీ కూలీలకు డబ్బుల చెల్లింపులపై సమీక్షించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా మహిళ స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 2016-2017 సంవత్సరంలో రూ. 120 కోట్లు రుణాల లక్ష్యానికి గాను రూ. 110 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో రూ. 160 కోట్ల రుణాలు అందించాలనేది లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ దేబ్‌జానీ, డీపీవో గంగాధర్, పీడీ ఐకేపీ చరణ్, బ్యాంకు మేనేజర్‌లు, ఎంపీడీవో, ఏపీఎం, ఏపీవో, సీసీలు, పోస్టల్ అధికారులున్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్

నర్సాపూర్(జి): నర్సాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ట్రైనీ కలెక్టర్ క్రాంతిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అదే విధంగా పహనీ, 1బి, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్ నర్సయ్య, సీసీ ఎజాజ్ హైమద్, ఆర్ఐ అడెల్లు, వీఆర్వో విజయ్, శ్రావణ్ రెడ్డిలున్నారు.

'ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలను ఆదుకుంటాం'

భైంసా: సాగు బడిలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో ఆర్థిక ఇబ్బందులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలను ఆదుకుంటామని తెలంగాణ జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు టి. లక్ష్మణ చారి పేర్కొన్నారు. మంగళవారం భైంసా డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా ఆత్మహత్యలకు పాల్పడ్డ పలు రైతు కుటుంబాలను కలిసి మాట్లాడారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆత్మహత్యలకు పాల్పడ్డ కుటుంబాలకు అండదండలు అందించేందుకు గాను చర్యలు చేపట్టిందన్నారు. త్వరలోనే బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు గాను జాగృతి ఆధ్వర్యంలో పెన్షన్ అందించనున్నామన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్యలకు పాల్పడ్డ పలు కుటుంబీకులు జాగృతి ఆధ్వర్యంలో పెన్షన్ అందించాలని పలువురు వినతి పత్రాలను అందజేశారు.

వర్షాలు కురవాలని పాపహరేశ్వరునికి జలాభిషేకం

దిలావర్‌పూర్: వర్షాభావ పరిస్థితులతో తల్లడిల్లుతున్న రైతులు వరుణుడి కరుణ కోసం పరితపిస్తున్నారు. శ్రీ కదిలి పాపహరేశ్వర స్వామిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి మహ జలాభిషేక పూజలు చేశారు. సంవృద్ధిగా వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఉట్నూర్ మండలానికి చెందిన బాలాజీరావు తంగే బృందం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంబాజీ పటేల్, భూమేష్, నాగభూషణ్, ఆలయ అర్చకులు పంచాక్షరీ, శంకర్ పంతులు పాల్గొన్నారు.





'ఆది' నుంచీ అదే వేదన!

- కనీస హక్కులకు నోచుకోని అడవిబిడ్డలు
- విద్య, వైద్యం మౌలిక వసతులకు దూరం
- మనుగడ కోసం తప్పని పోరాటం
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



అడవుల్లో పుట్టి, అడవుల్లో బతుకుతున్న ఆదివాసులు అభివృద్ధికి ఆమడదూరంలో అలమటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా నేటికీ కనీసహక్కులకు నోచుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నా గిరిజనుల దరిచేరడం లేదు. అధికారుల అవినీతి, దళారుల దోపిడీ, మైదాన ప్రాంతవాసుల ఆధిపత్యంతో అడవిబిడ్డలు నేటికీ దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నారు. సరైన విద్య, వైద్యం, మౌలిక వసతులు కానరాక అవిద్య, ఆకలి, రోగాలతో అల్లాడుతున్నారు.

◆ జన్నారం/ఉట్నూర్

● అడవులే ఆయువుపట్టుగా..

అడవులే ఆయువుపట్టుగా గిరిజనులు తరతరాలుగా తమ జీవితాలను నెట్టుకొస్తున్నారు. దట్టమైన అడవులు, గుట్టల నడుమ విసిరివేసినట్లుగా కనిపించే గూడాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో బతుకుతున్నారు. సరైన రోడ్లు, వంతెనలు లేక వర్షాకాలంలో బాహ్యప్రపంచానికి దూరంగా కాలం వెళ్లదీస్తున్నారు. విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు ఎడ్లబండ్లపై తీసుకురావాల్సిన దుస్థితి. ఈక్రమంలో పోయిన ప్రాణాలకు లెక్కలేదు. సరైన పోషకాహారం కరువై, రక్తహీనతతో పెద్దసంఖ్యలో తల్లీ బిడ్డల మరణాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారుల అవినీతి, దళారుల దోపిడీతో సంక్షేమ పథకాలు గిరిజనులను చేరడం లేదు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల నడుమ కూడా గిరిజనులు తమవైన సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు.

● ఆదుకోని ఐటీడీఏ

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉట్నూర్ కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటుచేసి నాలుగు దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసుల జీవన విధానంలో ఎలాంటి మార్పునూ తీసుకురాలేకపోయింది. అడవి బిడ్డల అభివృద్ధి కోసం ఐటీడీఏ రూపొందిస్తున్న ప్రణాళికలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నేటికీ అటవీ ఉత్పత్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొన్నది. వాటికి గిట్టుబాటు ధర కల్పించడంలో జీసీసీ విఫలమవుతున్నది. సంక్షేమ పథకాల అమలులో దళారుల జోక్యం ఎక్కువైంది. అధికారుల అవినీతి తోడుకావడంతో గిరిజనుల అభివృద్ధి అటకెక్కింది.

● గాడితప్పిన పాలన..

జిల్లాల పునర్విభజనతో ఆదివాసుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్, నాలుగు జిల్లాలుగా విడిపోయింది. ఉట్నూర్ ఐటీడీఏకు ప్రాజెక్టు అధికారిగా ఉన్న ఆర్వీ కర్ణన్‌ను ప్రభుత్వం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా నియమించింది. ఆయనే ప్రస్తుతం ఐటీడీఏకు ఇన్‌చార్జి పీఓగా పనిచేస్తున్నారు. పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ఏడాది కాలంగా ఐటీడీఏ పాలన గాడితప్పంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పర్యవేక్షణ కరువైంది. ఐటీడీఏలో హార్టికల్చర్, సెరీకల్చర్, అగ్రికల్చర్, చిన్ననీటిపారుదల కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. ఏజెన్సీలో సాగునీటి కల్పన కోసం ఏర్పాటుచేసిన చిన్ననీటి పారుదలశాఖ కార్యాలయాన్ని ఎత్తివేయడంతో కొత్త ప్రాజెక్టుల రూపకల్పన ఊసే లేకుండా పోయింది. ఉట్నూర్‌లోని జిల్లా మలేరియా కార్యాలయాన్ని కూడా ప్రభుత్వం జిల్లాకేంద్రానికి తరలించింది. ఫలితంగా ఏజెన్సీ గ్రామాల్లో ప్రబలుతున్న జ్వరాలపై అధికారులకు పట్టింపు కరువైంది. గిరిజన గ్రామాల్లో సురక్షిత నీరు అందించడంలోనూ సర్కారుకు శ్రద్ధ కరువైంది. ఫలితంగా కలుషిత నీరు తాగుతున్న గిరిజనులు తరుచూ అంటువ్యాధుల బారిన పడుతున్నారు. ర్యాపిడ్ ఫీవర్ సర్వే ప్రారంభించినప్పటికీ వైద్య బృందాలకు కావాల్సిన వాహనాలను సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో రెండో దఫా ప్రారంభించిన ర్యాపిడ్ ఫీవర్ సర్వే కోసం ఆటోలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఏజెన్సీలో అమలుకావడం లేదు.

● కనీస విద్యకు దూరం..

మారుమూల గిరిజన గ్రామాల్లోని పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయి. సరైన రోడ్డు, రవాణా సౌకర్యం ఉండడంలేదు. అటువంటి గ్రామాలకు వెళ్లి చదువుచెప్పేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇష్టపడడం లేదు. వారానికోసారి వెళ్లి హాజరు వేసుకొని వచ్చేవారికి లెక్కలేదు. ఫలితంగా రోజుల తరబడి పాఠశాలలు తెరుచుకోవడం లేదు. దీంతో గిరిజన చిన్నారులు కనీస విద్యకు దూరమై, బాలకార్మికులుగా మిగులుతున్నారు.

● పోడు కోసం పోరుబాట

గిరిజనులు తరతరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ జీవించేవారు. ఈ క్రమంలో తరుచూ అడవులు నరికివేసేవారు. ఏళ్ల క్రితమే అడవుల నరికివేత ఆగిపోగా, అటవీ భూములను సాగుచేసుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది గిరిజనులకు రెవెన్యూశాఖ ద్వారా పట్టాలు ఇచ్చింది. కానీ ఇప్పుడు హరితహారం పేరిట అటవీశాఖ అధికారులు గిరిజనుల ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం వివాదాస్పదమవుతున్నది. తరతరాలుగా సాగుచేసుకుంటున్న భూముల్లో అడుగుపెడితే కేసులు నమోదు చేస్తుండడంతో అడవిబిడ్డలు రోడ్డెక్కుతున్నారు. పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తున్నా సర్కారు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

● 1994లో తొలిసారి..

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

● ఇదీ నేపథ్యం..

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన 1994 ఆగస్టు 9న జెనీవాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల ప్రతినిధులతో వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ప్రపంచ దేశాలన్నీ ఆదివాసుల సంరక్షణకు కృషి చేయాలని, ఆదివాసుల హక్కులు, సంస్కృతీసంప్రదాయాలకు రక్షణ కల్పించాలనే తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. అప్పటి నుంచి ఏటా ఆగస్టు9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నారు.

● దేశంలో 300 ఆదివాసీతెగలు..

దేశంలో మొత్తం 300 ఆదివాసీ తెగలున్నాయి. వీరు ఏకంగా 120 రకాల భాషలు మాట్లాడుతారు. ఇంకా గుర్తించని అనేక భాషలు వీరి సొంతం. తెలంగాణలోని మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గోండు, నాయక్‌పోడ్, పర్ధాన్, తోటి, కొలాం, అంద్, చెంచు, కోయ, కొండ రెడ్లు, గొత్తికోయ మొదలైన ఆదివాసీ తెగలున్నాయి. వీటిని రాజ్యాంగంలోని 342 అధికరణ ప్రకారం గుర్తించారు.

● అమలుకు నోచని 1/70, పీసా చట్టాలు

షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఫలితంగా ఆదివాసీ జిల్లాగా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవిబిడ్డల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఓ పక్క సింగరేణి ఓపెన్‌కాస్టు బొగ్గుగనుల వల్ల తిర్యాణి ప్రాంతంలోని కైరిగూడ, డోర్లీ, దంతన్‌పల్లి, దేవాయిగూడ, పల్లంగూడ, ఆరెగూడెం, బోరిగం మొదలైన ఆదివాసీ గ్రామాలు కనుమరుగయ్యాయి. అన్నీ బొందల గడ్డలుగా మారిపోయాయి. ఇప్పటికీ గిరిజనులకు చాలాచోట్ల నష్టపరిహారం అందలేదు. వారంతా దుర్భర జీవితం గడుపుతున్నారు. ఒకప్పుడు పచ్చగా కళకళలాడిన గూడాలన్నీ ప్రస్తుతం బొందల గడ్డలుగా మారి పోయాయి. కవ్వాల టైగర్‌జోన్ పేరుతో ప్రభుత్వం 1100 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జన్నారం, కడెం, ఖానాపూర్, ఉట్నూర్ ప్రాంతంలో 40 నుం చి 50 గ్రామాల వరకు ఖాళీ చేయించే చర్యలు మొదలుపెట్టింది. కానీ వారికి సరైన పునరావాసం కల్పించడంలో విఫలమ వుతున్నది. దీంతో నిర్వాసితులైన గిరిజనుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.



అధికారికంగా నిర్వహించాలి

-ఆత్రం తిరుపతి, తుడుం దెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షుడు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. ఏజెన్సీలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించి, వేడుకలు జరిపించాలి. ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం పక్కా ప్రణాళికలు రచించి, అమలు చేయాలి.



ప్రభుత్వాలు మారినా మారని బతుకులు

-కనక సుగుణ భుజంగ్‌రావు, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసుల బతుకులు మారడం లేదు. ఆదివాసీ మహిళల సంక్షేమం కోసం ఐటీడీఏలో మహిళాభివృద్ధి అధికారిని నియమించాలి.. ఆదివాసీ మహిళ సంఘాలను అభివృద్ధి చేసి గ్రామ స్థాయిలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి.



● వర్షాకాలంలో మరణమృదంగం..

వర్షాకాలం వచ్చిందంటే చాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి జ్వరాలు, వివిధ రోగాలతో పెద్దసంఖ్యలో గిరిజనులు మృత్యువాతపడుతున్నారు. స్థానికంగా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండకపోవడం, వ్యాధులపై అవగాహన లేకపోవడం, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, వాగులపై వంతెనలు లేకపోవడంతో గ్రామాలు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడం, ఏ రోగమయినా దానికదే తగ్గిపోతుందనే అతివిశ్వాసంతో ఏ యేటికాయేడు మృతుల సంఖ్య పెరుగుతున్నది. ఉట్నూర్ ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు వెళ్లాలంటే నేటికీ కాలినడకే శరణ్యం. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి. 108 వెళ్లలేదు. ఫలితంగా వర్షాకాలం వ్యాధులబారిన పడితే ప్రాణాలు కోల్పోవడం పరిపాటిగా మారింది. టైగర్‌జోన్ పరిధిలో 36 గ్రామాలు దట్టమైన అటవీ ప్రాంతంలోనే ఉన్నాయి. వీటిని విడతలవారీగా తరలించాలన్న ఆలోచనలతో అటవీ శాఖ అధికారులు ఉన్నప్పటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నారు. పరిహారం అందజేత, పునరావాస కల్పనలో ప్రభుత్వం విఫలమవుతున్నది. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు షెడ్యూల్ ప్రాంతంలో పీసా, 1/70 అటవీ హక్కుల చట్టం ప్రకారం తిర్యాణి, కైరిగూడ, డోర్లీ, దంతల్‌పెల్లి, ఏవాయి గూడెం, పల్లంగూడ, బోరిగాంలాంటి గ్రామాల ప్రజలకు అటవీ హక్కుల కింద భూములివ్వాలని పోరాడుతున్నా లాభం లేకుండా పోతున్నది.

● ఆదుకోని ఐటీడీఏ

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉట్నూర్ కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటుచేసి నాలుగు దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసుల జీవన విధానంలో ఎలాంటి మార్పునూ తీసుకురాలేకపోయింది. అడవి బిడ్డల అభివృద్ధి కోసం ఐటీడీఏ రూపొందిస్తున్న ప్రణాళికలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నేటికీ అటవీ ఉత్పత్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొన్నది. వాటికి గిట్టుబాటు ధర కల్పించడంలో జీసీసీ విఫలమవుతున్నది. సంక్షేమ పథకాల అమలులో దళారుల జోక్యం ఎక్కువైంది. అధికారుల అవినీతి తోడుకావడంతో గిరిజనుల అభివృద్ధి అటకెక్కింది.



ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం





తడకలు అల్లుతున్న ఆదివాసీ గిరిజనుడు

పదాలు కనుక్కోండి



S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!









బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దివ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.

సందడే సందడి


ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !

థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసిన పుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.



రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
